



T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ | శనివారం 05 -07-2025 | సంపుటి : 01 సంచిక :206 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



# ఆ లెక్కల్లో ఒక్కటి తగ్గినా !

## కాళ్లు మొక్కి తప్పుకుంటాను: రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

- కేసీఆర్, మోదీలు చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్
- తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం
- వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం
- ఒక్క సీటు తగ్గినా పూర్తి బాధ్యత తనదేనని వెల్లడి

2

మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనకు చరమగీతం పాడామన్న ముఖ్యమంత్రి

కాంగ్రెస్ నేతలంతా ఐక్యంగా ఉన్నారని, పాలన నిలకడగా సాగుతోందని వ్యాఖ్య

తెలంగాణ, ఆకాంక్ష :

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఈ గణాంకాలపై చర్చకు ఎవరైనా రావొచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎవరైనా చర్చకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగాల సంఖ్యలో ఒక్కటి తగ్గినా తాను కాళ్ళు మొక్కి పదవి నుండి తప్పుకుంటానని అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ 100 అసెంబ్లీ స్థానాల్లో విజయం

# మళ్లీ 90 సీట్లతో మాదే అధికారం

గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

రాష్ట్రంలో మళ్లీ 90 సీట్లతో అధికారంలోకి వస్తామని ధీమా

సామాజిక న్యాయానికి కట్టుబడి పదవుల పంపిణీ జరిగిందని వెల్లడి

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా 'సామాజిక న్యాయ సమరభేరి' సభ

సభకు హాజరుకానున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



తెలంగాణ, ఆకాంక్ష :

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మళ్లీ 90 స్థానాల్లో గెలిచి అధికారం నిలబెట్టుకోవడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, దాంతోనే ప్రజల మద్దతు తమకు లభిస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శుక్రవారం జరిగిన

మిగతాది 2 లో...

# యశోద ఆసుపత్రిలో కేసీఆర్

అస్వస్థతతో యశోద ఆసుపత్రిలో చేరిన మాజీ సీఎం కేసీఆర్

ఆరోగ్యం నిలకడగానే ఉందని వెల్లడించిన వైద్యులు

అధిక షుగర్, తక్కువ సోడియం స్థాయిలు ఉన్నట్లు నిర్ధారణ

కొన్ని రోజుల పాటు ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణ

ఆందోళన చెందవద్దని 'ఎక్స్' వేదికగా తెలిపిన కేటీఆర్

తెలంగాణ, ఆకాంక్ష :

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వల్ప అస్వస్థతతో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యశోద ఆసుపత్రి వర్గాలు, ఆయన కుమారుడు కేటీఆర్ వేర్వేరుగా స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా నీరసంగా ఉండటంతో కేసీఆర్‌ను గురువారం



మిగతాది 2 లో...

# కాంగ్రెస్ సభతో హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు

- హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ 'సామాజిక న్యాయ సమర భేరి' సభ
- సభ కారణంగా నగరంలో పలుచోట్ల భారీ ట్రాఫిక్ జామ్
- కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలతో వాహనదారుల ఇక్కట్లు
- లక్డీకాపూల్, మాసబ్‌ట్యాంక్, పంజాగుట్ట, నాంపల్లిలో తీవ్రమైన రద్దీ



మిగతాది 2 లో...

తెలంగాణ, ఆకాంక్ష :

హైదరాబాద్ నగరంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సామాజిక న్యాయ సమర భేరి' సభ కారణంగా నగరవాసులు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన ఈ సభకు కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సభ ముగిసిన

# బీఆర్ఎస్ లో అవమానాలు ఎదుర్కొంటున్నా:కవిత

- కొత్త పార్టీ పెట్టేది లేదు, బీఆర్ఎస్ తనదేనని కవిత స్పష్టీకరణ
- కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలను ఏరివేస్తేనే పార్టీకి మనుగడ అని వ్యాఖ్య
- కేటీఆర్‌తో రాజకీయంగా కొంత గ్యాప్ వచ్చిందన్న కవిత



తెలంగాణ, ఆకాంక్ష :

రాజకీయాల్లో తన అంతిమ లక్ష్యం ముఖ్యమంత్రి కావడమేనని, పదేళ్లు పట్టినా, ఇరవై ఏళ్లు పట్టినా ఆ ఆశయాన్ని నెరవేర్చుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు కీలక విషయాలు వెల్లడించారు. తాను కొత్త పార్టీ పెట్టబోనని, బీఆర్ఎస్ తన పార్టీ అని స్పష్టం చేస్తూనే, పార్టీ అంతర్గత వ్యవహారాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆసక్తిని కూడా ఆమె కనబరిచారు. పార్టీలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై కవిత తీవ్రంగా స్పందించారు. తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ చుట్టూ కొందరు దెయ్యాలు చేరాయని, వారిని పార్టీ నుంచి ఏరివేస్తేనే బీఆర్ఎస్‌కు మనుగడ ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. కొందరి వల్లే పార్టీ ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీగా తన ఓటమికి సొంత పార్టీ ఎమ్మెల్యేల సహకార లోపమే కారణమని కవిత ఆరోపించారు. కష్టకాలంలో, ముఖ్యంగా ఈడీ కేసు సమయంలో పార్టీ నుంచి తనకు తగినంత మద్దతు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, సోదరుడు కేటీఆర్‌కు మధ్య

మిగతాది 2 లో...

# పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారు

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ

ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు

మణిపూర్‌కు వెళ్లని ప్రధాని 42 దేశాలు తిరిగారని ఎద్దేవా

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోందని వెల్లడి

దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టీకరణ

దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణత్యాగం చేసిందని గుర్తుచేశారు

తెలంగాణ, ఆకాంక్ష :

ఆపరేషన్ సిందూర్‌కు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మధ్యలోనే నిలిపివేశారని ఏఐసీసీ

మిగతాది 2 లో...



# మోదీకి ట్రినిడాడ్ అండ్ టొబాగో అత్యున్నత పురస్కారం

'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్' అవార్డును ప్రదానం చేసిన దేశ అధ్యక్షురాలు

ఈ గౌరవాన్ని పొందిన తొలి విదేశీ నాయకుడిగా ప్రధాని మోదీ రికార్డు

ప్రధాని మోదీ అందుకున్న 25వ అంతర్జాతీయ పురస్కారం ఇది

మోదీ ప్రపంచ నాయకత్వానికి, మానవతా సేవలకు గుర్తింపుగా అవార్డు

న్యూ ఢిల్లీ , ఆకాంక్ష :

భారత ప్రధాని నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగో తమ దేశ

మిగతాది 2 లో...



# యశోద ఆసుపత్రిలో కేసీఆర్

సాయంత్రం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఆయన వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ ఎంవీ రావు సూచన మేరకు ఆసుపత్రిలో చేర్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక పరీక్షల్లో కేసీఆర్ రక్తంలో చక్కెర (షుగర్) స్థాయిలు అధికంగా, సోడియం స్థాయిలు తక్కువగా ఉన్నట్లు తేలిందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ మేరకు గురువారం రాత్రి హెల్త్ బులెటిన్‌ను విడుదల చేశాయి. చక్కెర, సోడియం స్థాయిలు సాధారణ స్థితికి వచ్చే వరకు కేసీఆర్ వైద్యుల పర్యవేక్షణలో ఆసుపత్రిలోనే చికిత్స పొందుతారని డాక్టర్ ఎంవీ రావు బులెటిన్‌లో పేర్కొన్నారు. ఈ విషయంపై కేసీఆర్ తనయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. సాధారణ వైద్య పరీక్షల కోసమే తన తండ్రి ఆసుపత్రిలో చేరారని తెలిపారు. ఆయన ఆరోగ్య సూచికలన్నీ (వైటల్స్) సాధారణంగానే ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ఆరోగ్యం గురించి ఆరా తీస్తున్న శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ లో అవమానాలు ఎదుర్కొంటున్నా:కవిత

వ్యక్తిగతంగా ఎలాంటి విభేదాలు లేవని, కానీ రాజకీయంగా కొంత గ్యాప్ వచ్చిందని కవిత అంగీకరించారు. తాను కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ కావడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వివరించారు. తన ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉండొచ్చన్న ఆరోపణలపై మాట్లాడుతూ, కేసీఆర్ అలాంటివి చేయించరని, కింది స్థాయి అధికారులే చేసి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తప్పక అధికారంలోకి వస్తుందని కవిత ధీమా వ్యక్తం చేశారు. తన సామాజిక సంస్థ 'జాగృతి'ని మళ్లీ అన్ని నియోజకవర్గాల్లో బలోపేతం చేస్తానని, దాని కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తానని ఆమె తెలిపారు.

# మళ్లీ 90 సీట్లతో మాదే అధికారం

టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని చెప్పడానికి పదవుల పంపణీనే నిదర్శనమని అన్నారు. అగ్రవర్ణ నేతకు ముఖ్యమంత్రి పదవి, బీసీ వర్గానికి చెందిన తనకు పీసీసీ అధ్యక్ష పదవి, నలుగురు దళితులకు మంత్రివర్గంలో స్థానం, మరో దళిత నేతకు స్పీకర్ పదవి ఇవ్వడమే దీనికి నిదర్శనమని ఆయన వివరించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా 'సామాజిక న్యాయ సమరభేరి' పేరిట భారీ సభను నిర్వహించనున్నట్లు మహేశ్ గౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షులకు ఆయన దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. పార్టీ కొత్తగా పదవులు ఇచ్చిన నేతలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆ లెక్కల్లో ఒక్కటి తగ్గినా

సాధించి తిరిగి అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ ఒక్క స్థానం తగ్గినా దానికి తానే పూర్తి బాధ్యత వహిస్తానని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దికాలమే ఉంటుందని విమర్శించిన వారి అంచనాలను తలకిందులు చేస్తూ, పార్టీ నాయకులంతా ఐక్యంగా ప్రజాపాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కేవరకు తాను విశ్రమించబోనని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, 18 నెలల్లోనే రూ.1.04 లక్షల కోట్లు ఖర్చు చేసిందని రేవంత్ రెడ్డి వివరించారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని, కానీ తాము 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తు చేశారు. రైతు భరోసా విషయంలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఆశించారని, కానీ వారి ఆశలు నెరవేరలేదని అన్నారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోనే కులగణన, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలను పూర్తి చేశామని చెప్పారు. మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనను కూల్చివేసి, ప్రతి హృదయాన్ని స్పృశిస్తూ పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సభతో హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు

అనంతరం నగరం మొత్తం ట్రాఫిక్‌తో స్తంభించిపోయింది. సాయంత్రం వేళ ఇళ్లకు, ఇతర గమ్యస్థానాలకు వెళ్లే వాహనదారులు గంటల తరబడి రోడ్లపైనే నిలిచిపోయి తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ భారీ సభ నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ముందుగానే ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సాయంత్రం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నగరంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఎల్బీ స్టేడియం పరిసర ప్రాంతాలైన లక్డీకాపూల్, మాసబ్‌ట్యాంక్, పంజాగుట్ట, రవీంద్రభారతి, నాంపల్లి వంటి మార్గాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ముఖ్యంగా సచివాలయం, ఇందిరా పార్క్ నుంచి లక్డీకాపూల్ వైపు వెళ్లే మార్గంలో ఉదయం నుంచే రద్దీ మొదలైంది. ఏఆర్ పెట్రోల్ పంప్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే వాహనాలను, సుజాత స్కూల్ లేన్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను నాంపల్లి వైపు మళ్లించారు. రవీంద్రభారతి నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను కూడా నాంపల్లి మీదుగా పంపించారు. పంజాగుట్ట, ఖైరతాబాద్ ఫ్లైఓవర్, బషీర్‌బాగ్, అబిడ్స్, ఎంజే మార్కెట్ వంటి రద్దీ ప్రాంతాల వైపు రావొద్దని, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు వాహనదారులకు సూచించారు.

## పెళ్లికి ముందు వైద్య పరీక్షలు తప్పనిసరి చేయలేం: మద్రాస్ హైకోర్టు



ఆకాంక్ష : వివాహానికి ముందు వధూవరులకు వైద్య పరీక్షలను తప్పనిసరి చేస్తూ చట్టం తీసుకురావాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం కొట్టివేసింది. చట్టాలను రూపొందించే పూర్తి అధికారం పార్లమెంటుకు ఉంటుందని, ఈ విషయంలో తాము ప్రభుత్వానికి ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. మదురైకి చెందిన రమేశ్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఇటీవల కాలంలో వివాహిత జంటల మధ్య విభేదాలు పెరిగి విడాకులు, ఆత్మహత్యల సంఖ్య పెరుగుతోందని ఆయన తన పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి ప్రధాన కారణం లైంగికపరమైన లోపాలు, అనారోగ్య సమస్యలేనని పేర్కొన్నారు. కొన్ని దేశాల్లో పెళ్లికి ముందు వైద్య పరీక్షలు తప్పనిసరి అని, మన దేశంలో కూడా అలాంటి చట్టం తీసుకువచ్చేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. నిన్న ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎస్.ఎం. సుబ్రహ్మణ్యం, జస్టిస్ శ్రీమతిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు స్పందిస్తూ ఇలాంటి సున్నితమైన విషయాలపై చట్టాలు చేయాలా వద్దా అనేది పార్లమెంటు నిర్ణయిస్తుందని తెలిపారు. చట్ట రూపకల్పన విషయంలో కోర్టు ఎలా జోక్యం చేసుకోగలదని, ప్రభుత్వానికి ఎలా ఉత్తర్వులు ఇవ్వగలదని ప్రశ్నిస్తూ పిటిషన్‌ను తిరస్కరించారు.

# పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారు

అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పాకిస్థాన్‌తో యుద్ధానికి తాము మద్దతు ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే ప్రసంగిస్తూ, ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించిన ప్రధానమంత్రికి మంటల్లో కాలుతున్న మణిపూర్‌ను సందర్శించడానికి సమయం లేకపోవడం విచారకరమని అన్నారు. మణిపూర్ మన దేశంలో భాగం కాదా అని ప్రశ్నించిన ఆయన, అక్కడి ప్రజల బాధలను విన్న తర్వాతనే విదేశీ వ్యవహారాలపై దృష్టి సారించాలని మోదీకి సూచించారు. గతంలో అమెరికా బెదిరించినా ఇందిరా గాంధీ భయపడలేదని, కానీ ట్రంప్ ఫోన్ చేయగానే పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారని ఖర్గే ఆరోపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగం చేశారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా దేశం కోసం ప్రాణాలను అర్పించారా అని ఆయన ప్రశ్నించారు. ప్రధాని మోదీ, అమిత్ షా అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితోనే అధికారంలోకి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమష్టిగా పనిచేసి బీఆర్ఎస్‌ను ఓడించారని ప్రశంసించారు. కేసీఆర్ తన పాలనలో రైతులను, మహిళలను, నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని ఖర్గే తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ. 8,200 కోట్లు జమ చేయడం, పేదలకు సన్న బియ్యం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. దేశంలోనే తొలిసారిగా కుల గణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. గిగ్ వర్కర్ల హక్కుల కోసం చట్టం తీసుకువస్తున్నామని ఆయన వెల్లడించారు.

# మోదీకి ట్రినిడాడ్ అండ్ టొబాగో అత్యున్నత పురస్కారం



అత్యున్నత పౌర పురస్కారమైన 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో'ను ప్రధాని మోదీకి ప్రదానం చేసింది. శుక్రవారం పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో ఘనంగా జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షురాలు క్రిస్టీన్ కంగాలూ ఈ అవార్డును మోదీకి అందజేశారు. ఈ పురస్కారాన్ని అందుకున్న తొలి విదేశీ నాయకుడు ప్రధాని మోదీ కావడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నాకు ఈ అత్యున్నత జాతీయ గౌరవాన్ని అందించినందుకు మీకు, మీ ప్రభుత్వానికి, ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అవార్డు మన రెండు దేశాల మధ్య ఉన్న శాశ్వతమైన, బలమైన స్నేహానికి చిహ్నం. 140 కోట్ల భారతీయుల తరపున ఈ పురస్కారాన్ని స్వీకరిస్తున్నాను" అని తెలిపారు. ప్రధాని మోదీ ప్రపంచ నాయకత్వం, ప్రవాస భారతీయులతో ఆయనకున్న బలమైన సంబంధాలు, కోవిడ్-19 మహమ్మారి సమయంలో అందించిన మానవతా సహాయానికి గుర్తింపుగా ఈ గౌరవాన్ని అందిస్తున్నట్లు ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రధాని కమలా పెర్సాద్ బిస్సెసార్ పేర్కొన్నారు. ప్రధాని మోదీకి లభించిన 25వ అంతర్జాతీయ పురస్కారం ఇది. ట్రినిడాడ్ పర్యటనకు ముందు ఘనాలో ఆ దేశ జాతీయ పురస్కారం 'ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా'ను ఆయన అందుకున్నారు. ఇటీవలి కాలంలో సైప్రస్, శ్రీలంక, మారిషస్ వంటి దేశాలు కూడా తమ అత్యున్నత పౌర పురస్కారాలతో ప్రధాని మోదీని సత్కరించాయి. ఈ వరుస పురస్కారాలు ప్రపంచ వేదికపై ప్రధాని మోదీకి, భారతదేశానికి పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# హైదరాబాద్ నగరంలో మరో భారీ స్కైవాక్



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరవాసులకు గుడ్‌న్యూస్. ఉప్పల్ తరహాలో భారీ స్కైవాక్‌ను అందుబాటులోకి రానుంది. ఈ మేరకు %ఖమీూా% ప్రణాళిక సిద్ధం చేసింది. మెట్రో స్టేషన్, బస్‌స్టేషన్, లూలూమాల్ వంటి ప్రాంతాలను కలుపుతూ జేఎన్‌టీయూ జంక్షన్‌లో పాదచారులకు సురక్షిత ప్రయాణం అందించేందుకు స్కైవాక్ నిర్మించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ప్రాజెక్టు పనులు ఈ ఏడాదే ప్రారంభం కానున్నాయి. ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతూ వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరం ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతోంది. పెరుగుతున్న వాహనాల సంఖ్య, రద్దీగా ఉండే జంక్షన్లు నిత్యం వాహనదారులకు, పాదచారులకు సవాళ్లను విసురుతున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోంది. నగరంలో కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, రహదారుల నిర్మాణాలతో పాటు, పాదచారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ స్కైవాక్‌ల నిర్మాణంపై దృష్టి సారించింది తాజాగా నగరంలో మరో స్కైక్ అందుబాటులోకి రానుంది. నగరంలో అత్యంత రద్దీగా ఉండే జంక్షన్లలో జేఎన్‌టీయూ ఒకటి. ఈ మార్గంలో రోజుకు లక్షన్నరకు పైగా వాహనాలు ఇక్కడి నలువైపులా రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రద్దీ మధ్య నిత్యం వేలాది మంది పాదచారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రోడ్డు దాటుతుంటారు. వేగంగా వచ్చే వాహనాలు ఢీకొని గాయాలపాలవడం, ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా గతంలో చోటుచేసుకున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా, జేఎన్‌టీయూ జంక్షన్‌లో అతి పెద్ద స్కైవాక్ నిర్మించేందుకు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (%ఖమీూా%) ప్రణాళిక సిద్ధం చేసింది. ఉప్పల్ జంక్షన్‌లో విజయవంతంగా నిర్మించిన స్కైవాక్ తరహాలోనే ఇది కూడా ఉంటుంది. మెట్రో స్టేషన్, ప్రగతినగర్ రోడ్డు, జేఎన్‌టీయూ బస్‌స్టేషన్, లూలూమాల్ వైపుల నుంచి పాదచారులు సులువుగా రోడ్డు దాటేలా ఈ స్కైవాక్ రూపొందించబడుతుంది. ఈ ప్రాజెక్టు కోసం ఒక కన్సల్టెన్సీని నియమించి, అధ్యయనం తర్వాత పనులను చేపట్టనున్నారు. ఈ సంవత్సరంలోనే పనులకు శ్రీకారం చుట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జేఎన్‌టీయూ స్కైవాక్ నిర్మాణం పూర్తయితే పాదచారుల భద్రతకు, ట్రాఫిక్ సమస్యకు చెక్ పడనుంది. జేఎన్‌టీయూ స్కైవాక్‌తో పాటు, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ప్రయాణాన్ని సులభతరం చేయడానికి అనేక ఇతర ప్రాజెక్టులను చేపడుతున్నాయి. వీటిలో కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, విస్తరించిన రహదారులు, ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థల ఆధునీకరణ ఉన్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే నగర వాసులు ఎలాంటి టెన్షన్ లేకుండా మరింత సురక్షితమైన, సులభమైన ప్రయాణ అనుభూతిని పొందనున్నారు.

# సర్పంచ్ ఎన్నికలపై బిగ్ అప్డేట్.




**తెలంగాణ :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఉత్కంఠ కొనసాగుతోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవీకాలం గతేడాది ముగియగా... హైకోర్టు తాజాగా సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు పూర్తి చేయాలని ఆదేశించింది. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే బీసీ రిజర్వేషన్లు ఖరారు చేశాకే ఎన్నికలకు వెళ్లాలని సర్కార్ భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు ఇటీవల హైకోర్టు ఆదేశాలు కొంత స్పష్టతను ఇచ్చాయి. గతేడాదే పదవీకాలం ముగియడంతో.. ఎన్నికల నిర్వహణపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఆశావాహులు ఎన్నికల నోటిఫికేషన్ కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. 90 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ, అన్ని సామాజిక వర్గాలకు కలిపి 50 శాతం రిజర్వేషన్లు మించరాదన్న సుప్రీంకోర్టు తీర్పు ఈ హామీకి అడ్డుగా నిలుస్తోంది. రిజర్వేషన్లను ఖరారు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశం నేపథ్యంలో.. రిజర్వేషన్ల అంశాన్ని త్వరగా తేల్చే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యనేతలు కీలక చర్చలు జరిపారు. సామాజిక న్యాయ సమరభేరి సభలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కులగణనపై ప్రజల్లో వచ్చిన సానుకూల స్పందనను ప్రస్తావించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు కేటాయించాలని మహేశ్‌కుమార్‌గౌడ్ కోరినట్లు సమాచారం. అయితే, ఈ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించేలా కాంగ్రెస్ తరఫున ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర నాయకులు కేసీ వేణుగోపాల్‌ను కోరారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పించాలనే కోణంలో అధ్యయనం చేయాలని కేసీ వేణుగోపాల్ రాష్ట్ర నాయకులకు సూచించినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్లు ఖరారు అయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం మంచిదని రాష్ట్ర నాయకులు అభిప్రాయపడినట్లు సమాచారం. ప్రభుత్వం తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించి, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరిగేవి కాబట్టి, వాటిని విడిగా నిర్వహించాలని భావిస్తోంది. గతంలో మాదిరిగానే మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలను నిర్వహించి, ప్రతి విడతలో పోలింగ్ ముగిసిన వెంటనే ఫలితాలను ప్రకటించనున్నారు.

# మారేడుమిల్లిలో అల్లూరి జయంతి

## పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఈఎక్స్ ఎంపిటీసిసభ్యులు గొర్లెఅనిల్ ప్రసాద్ (బాబి)



**రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష స్టాఫ్ రిపోర్టర్ జులై 04 :** మారేడుమిల్లి స్థూపం సెంటర్ లో ఉన్నటువంటి అల్లూరి జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన మాట్లాడుతూ తెల్లదొరల బందకల్లో నలిగిపోతున్న మన్యం గిరిజన ప్రజలకోసం అగ్గిరవ్వగామారిన తాను ఆదివాసీ ప్రజల్లో చైతన్యం నింపి బానిస బ్రతుకుల నుండి విముక్తి ప్రసాదించి నా మన్యం వీరుడు అల్లూరి అని అతని చివరి ఊపిరివరకు గిరిజన ప్రజలకోసం పోరాడిన పోరాటయోదుడని అందుకే గిరిజన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మీగిలారని కొనియాడరు ఈ కార్యక్రమంలో వనవాసి డైరెక్టర్ డాక్టర్ గొర్లెఅనుదీప్ కుమార్ దూడ ప్రమోద్ చెదలు సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పచ్చావ చిన్న పేరయ్యకు ఘనంగా నివాళులు అర్పించిన ఇరిగినేని, దారపనేని



**కనిగిరి జూలై 4 ఆకాంక్ష :** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు దివంగత కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య అనుచరులు పచ్చవ చిన్న పేరయ్య భౌతిక కాయానికి ఇరిగినేని తిరుపతి నాయుడు కుమారులు రాజేంద్రప్రసాద్, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఘనంగా నివాళులర్పించారు. పీసీ పల్లి మాజీ సింగల్ విండో అధ్యక్షులు గడ్డం బాలసుబ్బయ్య,, లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వడ్లమూడి నాగేంద్ర, మన్నం వెంకటస్వామి, మోపాడు గ్రామ టిడిపి నాయకులు, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మొరుబోయిన గిడ్డయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహా యాదవ్, దేవరపు శ్రీహరి, దేవరపు దాల్ మాలాద్రి, యాం సింగ్ రాయుడు, మట్లే రాహుల్ యాదవ్, మాజీ ఎంపిటిసి సప్పిడి రామయ్య, దారపనేని వారి కుటుంబ సభ్యులు, పచ్చావా వారి కుటుంబ సభ్యులు,మహంకాలి వారి కుటుంబ సభ్యులు, మోపాడు గ్రామస్తులు, భారీ సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# తప్పిన పెనుప్రమాదం



**రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష జులై 04 :**మారేడుమిల్లి మండలం పుల్లంగి పంచాయితీ లోని సూమారు 4 గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి అని ఆకుమామిడికోట సంత కావాడం జనాలు సంతకు వచ్చి వారికి అవసరమైన వస్తువులు కొనుగోలు చేసుకుంటారు వాటిని అతికష్టం మీద ఇంటికి తీసుకొని వెళ్ళాలి జనాలు అందరు దిగి ఆటోలో సరుకులు వేసుకొని ఆటోని నెట్టుకుంటు ఇబ్బంది పడుతు వెళ్ళే మార్గంలో మరోక ఇబ్బంది వచ్చిపడింది అని ప్రజలు అంటున్నారు రోడ్డుకు అడ్డంగా బారి వృక్షం పడే సమయంలో సంతకు వెళ్ళే జనం ఆ రోడ్డు మార్గంలో లేరు కనుక ప్రమాదం జరగలేదు లేదు అంటే ప్రమాదం జరిగి ఉండేధని దయచేసి వృక్షాన్ని తొలగించే ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రజలు కోరుచున్నారు

# "అల్లూరి సీతారామరాజు " చిత్రపటానికి , ఘన నివాళులర్పించిన.:పారా లీగల్ వాలంటీర్స్ .



**అల్లూరి జిల్లా, దేవీపట్నం మండలం."ఆకాంక్ష జూలై. 04** అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండలం,మంటూరు గ్రామపంచాయతీ పరిధిలోని,మంటూరు ఎంపీపీ స్కూల్,ఏనుగులగూడెం ఎంపీపీ స్కూల్,అగ్రహారం జిపిఎస్ స్కూల్,నందు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించామని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం మండల న్యాయ సేవ అధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, యలగాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ...ఆనాడు బ్రిటిష్ వారు విధించే పన్నులకు, కష్టాలకు, పెట్టె హింసలకు,వ్యతిరేకంగా అమాయక ఆదివాసీ ప్రజానీకాని చైతన్యం చేసి, గాం గంటన్న దొర,గాం మల్లు దొర, సారథ్యంలో సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భారతదేశం నుండి తరిమికొట్టడంలో,అల్లూరి సీతారామరాజు కీలక పాత్ర పోషించారన్నారు.నేటి తరం యువతీ యువకులకు అల్లూరి సీతారామరాజు,గాం గంటన్న దొర,గాం మల్లు దొర పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ పారా లీగల్ వాలంటీర్, కారం రామన్న దొర,బిజెపి సీనియర్ నాయకులు, అయినాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు వై.నాగేశ్వరరావు,ముత్యాల రెడ్డి,ఎర్రం రెడ్డి,రామిరెడ్డి,అనసూయ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చింతూరు డివిజన్లోని సిమెంట్ ఇటుకల తయారీకి అనుమతులు ఉన్నాయా?

## ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఇటుక తయారీ, వ్యాపారం జరుగుతుంటే అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారు.



**రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష జులై 04 :** ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అధికారులకు సూటి ప్రశ్న. ఏజెన్సీలోని వలస నాన్ ట్రైబల్స్ ఏజెన్సీ చట్టాలు విరుద్ధంగా ఇటుకల తయారీ మరియు వ్యాపారం కొనసాగిస్తుంటే చర్యలు తీసుకోవలసినటువంటి అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అధికారులను ప్రశ్నించారు. 1/70 చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ ఏ రకమైన స్థిర,చర వ్యాపారాలు చేయకూడదని నిబంధనలు ఉన్నాయి. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరైనా ఏజెన్సీలో వ్యాపారాలకు పాల్పడితే అధికారులు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. కానీ చింతూరు డివిజన్లో సిమెంట్ ఇటుకలు, బూడిద ఇటుకలు, మట్టి ఇటుక బట్టీల వ్యాపారం ఎద్దేచ్ఛగా కొనసాగుతున్న, వ్యాపార నిర్వాహులైన నాన్ ట్రైబల్స్ పై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారంటే ఈ వ్యాపారం వెనుక అధికారులు వాటా ఎంతో తేల్చాలని డిమాండ్ చేశారు. ఇటుకల తయారీకి కరెంటు వాడుతున్నారని, అసలు విద్యుత్ శాఖ వాళ్ళు కరెంట్ సప్లై ఎలా ఇస్తున్నారని ఆ శాఖపై మండిపడ్డారు. ఏ వ్యాపారం కొనసాగాలన్న దానికి విద్యుత్ అవసరమని, విద్యుత్ శాఖ ముడుపులకు అమ్ముడుపోయి నాన్ ట్రైబల్స్ కి కరెంటు మీటర్లు ఇచ్చి కరెంట్ సప్లై చేయటంతో నా ట్రైబల్స్ అక్రమ వ్యాపారుల దంధా మూడు పువ్వులు ఆరు కాయలుగా వికసిస్తుందని. ఏజెన్సీ ప్రాంతంలో నాన్ ట్రైబల్స్ ఏ రకమైన వ్యాపారాలు కూడా చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ, అధికారులు ముడుపులకు అలవాటు పడి నా ట్రైబల్స్ వ్యాపారాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్నారని దీని మూలానే ఏజెన్సీ ప్రాంతం అంతా కూడా నాన్ ట్రైబల్స్ కబంధహస్తాల్లో నలిగిపోతుందని ఆవేదన వ్యక్తపరిచారు. ఒకపక్క న్యాయస్థానాలు ఏజెన్సీలోని అక్రమాలు అన్నీ కూడా తొలగించాలని ఉత్తర్వులు ఇస్తుంటే, అధికారులు మాత్రం న్యాయస్థానాల ఉత్తర్వులకు విరుద్ధంగా నాన్ ట్రైబల్స్ అక్రమాలను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. ఏజెన్సీలో నడుస్తున్న ఇటుక వ్యాపారల తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# భీమసింగి బడి దుస్థితి బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు, వర్షానికి కారుతున్న పైకప్పు



**ఆకాంక్ష - చింతపల్లి, జూలై 04 :** అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలోని భీమసింగి గ్రామం నుండి మనసును కలచివేసే దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. భీమసింగి ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో, చిన్నారులు ప్రతి వర్షపు చినుకుకు భయంతో వణికిపోతున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో, ఈ పాఠశాల దుస్థితి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. భీమసింగి పాఠశాలలో మొత్తం 24 మంది చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పేందుకు ఇద్దరు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారు. కానీ, పాఠశాల భవనం పరిస్థితి దారుణంగా ఉంది. కనీసం పిల్లలు కూర్చోవడానికి కూడా సరైన వసతి లేదని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. వర్షం పడితే పైకప్పు నుండి ధారాళంగా నీరు కారుతుంది. దీంతో క్లాస్ రూమ్‌లన్నీ చిత్తడిగా మారి, పిల్లలు ఎక్కడ కూర్చోవాలో, ఉపాధ్యాయులు ఎక్కడ పాఠాలు బోధించాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు, భవనం ఎప్పుడు కూలిపోతుందోనన్న భయంతో చిన్నారులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారే తప్ప, సరైన వాతావరణంలో విద్యను అభ్యసించలేకపోతున్నారు. ఇది వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు స్థానిక అధికారులను, ప్రజా ప్రతినిధులను తక్షణమే స్పందించి పాఠశాలకు మరమ్మతులు చేయించాలని వేడుకుంటున్నారు. నిధుల కొరతతోనో, నిర్లక్ష్యంతోనో పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని వారు కోరుతున్నారు. వేగంగా మరమ్మతు పనులు చేపట్టి, పిల్లలకు సురక్షితమైన, సరైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సమస్యపై అధికారులు తక్షణమే దృష్టి సారించి, భీమసింగి పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

# తొలి అడుగు కార్యక్రమం మూడోరోజు

## సుపరిపాలనలో తొలి అడుగు మూడవ రోజు అడ్డతీగల మండలంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పర్యటన.



**రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష జులై 04** అడ్డతీగల మండలంలో తొలిఅడుగు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని అడ్డతీగల మండలంలోని భీముడి పాకలు, పాపంపేట, చేలు పాకలు, గొండోలు, రాజుపాలెం, వీరభద్రపురం, కోనలోవా, గౌరయ్య పేట, కొట్టం పాలేం, బొడ్లంక జంక్షన్ గ్రామాల్లో శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆ ఆ గ్రామస్థులు, ప్రజలు, అభిమానులు ఎమ్మెల్యే కి ఘనస్వాగతం పలికారు, ఆడబిడ్డలు హారతులతో తమ గ్రామంల్లోకి స్వాగతించారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి, ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే శిరీష దేవి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రతి కుటుంబంలో ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన లబ్ధి గురించి తెలుసుకుని, ప్రజల సమస్యలు ఏవైనా ఉన్నాయా అని సవివరంగా ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మఠం విజయభాస్కర్, జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జర్తా వెంకటరమణ రెడ్డి, చింతూరు టిడిపి నాయకులు జమాల్ ఖాన్, పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డీ రాంబాబు, ధారగడ్డ మాణిక్యాలరావు, వంకా సతీష్, బాలయోగి, కె కృష్ణమూర్తి, రాఘవ, వై శ్రీను, బి హరిబాబు, గొర్లె నిశాంత్, వై రత్నకుమారి, కే రామకృష్ణ, నాని బాబు, ఎస్ శ్రీనుబాబు, వీరపు రెడ్డి, చెల్లారావు, జనసేన పార్టీ నాయకులు రాజేంద్ర, షేక్ సుభాని, చోటు, ఎం రాంబాబు, జి ఏసుబాబు, జె కోటేశ్వరరావు, బి సత్యనారాయణ, ఎం కాశి బాబు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా బోనంగిపల్లి రోడ్డు కష్టాలు: ప్రభుత్వాల మారుతున్నా మారాని దుస్థితి

**అల్లూరి జిల్లా, ఆకాంక్ష న్యూస్ ప్రతినిధి, జీకే. వీధి జూన్ 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండల కేంద్రం పరిధిలోని బోనంగిపల్లి గ్రామానికి వెళ్లే రహదారి దశాబ్దాలుగా గ్రామస్థులకు నరకం చూపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం నడిచి వెళ్లాలన్నా జారిపడతామో అన్న భయం వెంటాడుతుందని, వాహనాల రాకపోకలకు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్థులు పడుతున్న ఈ కష్టాలు ఒకటి కాదు రెండు కాదు, ఎన్నో ప్రభుత్వాలు మారినా బోనంగిపల్లి రోడ్డు సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. వృద్ధులు, పిల్లలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ అదే దారి నుండి ప్రయాణం చేయాల్సి వస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలన్నా, నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలన్నా ఈ అధ్వాన్నమైన రోడ్డు కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ రోడ్డు సమస్యను ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం తమ కష్టాలను అర్థం చేసుకొని, బోనంగిపల్లి గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయాలని చేతులు జోడించి వేడుకుంటున్నారు.




## గూడెం కొత్త వీధిలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**అల్లూరి జిల్లా,ఆకాంక్ష న్యూస్ ప్రతినిధి, జీకే. వీధి జూన్ 4:** అల్లూరి జిల్లా కేంద్రం పరిధిలో స్థానిక గూడెం కొత్త వీధి మండలంలో స్వతంత్ర సమరయోధుడు, మన్యం విప్లవ వీరుడు, అగ్గిపిడుగుగా పేరుగాంచిన అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధుడైన అల్లూరి సీతారామరాజు వీర పోరాటాలను స్మరించుకుంటూ, గూడెం కొత్త వీధి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీమ్ ఎంవీఆర్, జీకే వీధి వైఎస్సార్సీపీ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## దేవీపట్నం లో.. పి ఎన్ పి స్వచందసంస్థ..ఉచిత మొక్కల పంపిణీ.



**ఆకాంక్ష దేవీపట్నం మండలం జూలై. 04** అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలంలోని పి.ఎన్. పి స్వచ్ఛంద సంస్థ ద్వారా, ఈరోజు సుమారు 30 వేల జీడీ మామిడి మొక్కలు, మండలంలోని పలు గ్రామాల రైతులకు, ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది, అలాగే మరికొన్ని పదివేల నుంచి 20 వేల మామిడి మొక్కలు కూడా, పంపిణీ చేయవలసి ఉన్నదని, అలాగే రైతులు తీసుకున్నటువంటి ప్రతి మొక్క కూడా చాలా చాలా జాగ్రత్తగా పెంచుకోవాలని, వాటి జాగ్రత్తలు తీసుకోవాలని, అందరి రైతులు కూడా మొక్కలను మీ మీ పిల్లలు వలె జాగ్రత్తగా కాచి, కాపాడుకోవాలని రేపొద్దున మీకు మీ పిల్లలు భవిష్యత్తు కు ఈ మొక్కలే ఆధారం గా నిలుస్తాయని,రంపచోడవరం, గంగవరం,దేవీపట్నం, క్లస్టర్ ఇంచార్జ్, శివకుమార్, అరవింద్ కుమార్, తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రైతులు, అలాగే రమేష్, అంజిబాబు, అనిల్ శ్రీను వాసు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకి ఘన నివాళులు



**ఆకాంక్ష చింతపల్లి, జూలై 04:** స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జనసేన పార్టీ, పెదబరడ పంచాయతీ అధ్యక్షుడు కూడా రామకృష్ణ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు దేశం కోసం చేసిన అత్యున్నత త్యాగాలను స్మరించుకోవాల్సిన ఆవశ్యకతను తెలిపారు. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా మన్యం ప్రాంతంలో ఆయన నడిపిన వీరోచిత పోరాటం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని కొనియాడారు. కేవలం 27 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన అల్లూరి పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శనీయమన్నారు. అల్లూరి సీతారామరాజు జీవితం, పోరాటంలోని ముఖ్య అంశాలను రామకృష్ణ ఈ సందర్భంగా వివరించారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు, వారిపై సాగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా అల్లూరి చేపట్టిన తిరుగుబాటు భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ఒక ప్రత్యేక అధ్యాయమని పేర్కొన్నారు. ఆయన కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక. ఆయన పోరాటం అణగారిన వర్గాల గొంతుక అని వ్యాఖ్యానించారు.యువతకు అల్లూరి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని రామకృష్ణ పిలుపునిచ్చారు. నేటి యువత కేవలం ఉద్యోగాలు, వ్యక్తిగత ఎదుగుదలకే పరిమితం కాకుండా, దేశసేవకు, సమాజ సేవకు అంకితం కావాలి. అల్లూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతాం, అని అన్నారు. స్వచ్ఛమైన సమాజం కోసం, అవినీతి రహిత పాలన కోసం యువత క్రియాశీలకంగా మారాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## కొట్నాపల్లి క్వారీ పై చర్యలేవి



**అల్లూరి జిల్లా/ఆకాంక్ష (స్టాప్ న్యూస్ రిపోర్టర్ మామిడి భీమరాజు)జులై 04 :** అల్లూరు జిల్లా హుకుంపేట లో గురువారం నాడు హుకుంపేట మండల కేంద్రానికి అనుకుని వున్నా కొట్నాపల్లి క్వారీ పై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవటం లో ఎందుకు విఫలం అవుతున్నారని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు ప్రశ్నించారు, గత కొన్ని నెలలు గా కొట్నా పల్లి క్వారీ వల్ల ఇబ్బందులు ఎదురుకుంటున్నా ప్రజలు ఆందోళన లు చేస్తూ, స్పందన లో సైతం పిర్యాదు చేస్తున్నారని అయినా అధికారుల్లో కనీసం చలనం లేకపోవటం ఆశ్చర్యకరం అన్నారు, అనుమతులకు మించి రిగ్గింగ్ బ్లాస్ట్ చెయ్యటంతో సమీపంలోనీ గిరిజన ప్రజల అవాసాలు దెబ్బతినటమే కాకా అనారోగ్యల బారిన పడుతున్నామని, క్వారీ డస్ట్ వలన పంటలు కూడ సక్రమంగా పండే పరిస్థితి లేదని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారాని అయన తెలిపారు, స్పందన లో పిర్యాదు చేసిన కూడ ఫలితం లేకపోవటం తో గిరిజన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు, మోతాదుకి మించి మందుగుండు రిగ్గింగి బ్లాస్టింగ్ చెయ్యటం మూలాన గర్భిణీ స్త్రీలు, ఈ లోకం చూడని పశు గుడ్డు కూడ వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వల్ల అనారోగ్యం బారిన పడి గ్రహణం మొర్రి, ఊపిరి తిత్తుల సమస్య వంటి వ్యాధులతో జన్మించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు,త్వరలో బాధిత గిరిజన గ్రామాలను మా రాష్ట్ర, జిల్లా నాయకులతో సందర్శించి అధికారుల అలసత్వం పై జాతీయ ఎస్టి కమిషన్, మానవ హక్కుల కమిషన్ కు పిర్యాదు చేస్తామని స్పష్టం చేసారు, ఇకనైనా ప్రజల కోసమే పని చెయ్యటానికి వచ్చిన అధికారులు ప్రజల పక్షాన నిలిచి కొట్నా పల్లి క్వారీ పై తగు చర్యలు తీసుకుని గిరిజన ప్రజలకు క్వారీ సమస్య నుంచి విముక్తి చెయ్యాలని డిమాండ్ చేసారు.

# విప్లవ వీరుడు అల్లూరి 128వ జయంతి వేడుకలు: మన్యంలో చెరగని స్ఫూర్తి

**అల్లూరి జిల్లా,ఆకాంక్ష న్యూస్ జూన్ 4:** అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండల పరిధిలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకుని కూటమి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బ్రిటిష్ పాలకులపై అల్లూరి సీతారామరాజు సాగించిన పోరాటం నేటికీ గిరిజన ప్రాంతాల్లో చెరగని ముద్ర వేసిందని, ఆయన స్ఫూర్తితోనే మన్య ప్రాంతంలో ఎన్నో పోరాటాలు సాగుతున్నాయని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. అల్లూరి సీతారామరాజు కేవలం ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక సామూహిక శక్తి అని, ఆయన మాటలు ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని నింపుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఉద్యమ పోరాటంలో బ్రిటిష్ వారి గుండెల్లో గుబులు పుట్టించిన విప్లవ వీరుడిగా అల్లూరిని కీర్తించారు. ఉద్యమాల గడ్డగా పేరుగాంచిన ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో, అల్లూరి స్ఫూర్తితోనే "అల్లూరి సీతారామరాజు జిల్లా" ఏర్పాటైందని, ఇది ఉద్యమాలకు ఊపిరి పోస్తోందని నాయకులు తెలిపారు. స్వతంత్ర స్వేచ్ఛ కోసం, గిరిజనుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజుకు జయంతి నివాళులర్పిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, బీజేపీ మండల అధ్యక్షులు కాకూరు శేఖర్, టీడీపీ నాయకులు ముక్కలి మహేష్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి, జనసేన వైస్ ప్రెసిడెంట్ బత్తుల సిద్ధార్థ మార్క్, రీమల పాల్, లకే రాము, ఎం. రామ్ కిరణ్ కుమార్, బి. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## పాడేరు గవర్నమెంట్ మెడికల్ కళాశాలలను సందర్శించిన ఏపీఎంఎస్ఐడిసి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి నివాసరావు



**అల్లూరి జిల్లా పాడేరు ఆకాంక్ష న్యూస్ జులై 04 :** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం పత్రిక ప్రకటన: వివరాల్లోకి వెళితే...ముందుగా జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య, మరియు జనసేన శ్రేణులు ఘన స్వాగతం పలికారు...అనంతరం,మోదకొండమ్మ తల్లి దర్శనం చేసుకోవడం జరిగింది.. డా! వంపూరు.గంగులయ్య,పూలబుకే, శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.. అనంతరం మెడికల్ డిపార్ట్మెంట్ వారు గిరిజన ఇలవేల్పు, మోదకొండమ్మ తల్లి చిత్రపటాన్ని బహుమతిగా ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు..రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీల్లో భాగంగా పాడేరుకు మెడికల్ కళాశాల కేటాయించిన విషయం విదితమే మెడికల్ కళాశాల నిర్మాణం ప్రారంభం అయినప్పటికీ పూర్తి స్థాయి నిర్మాణం జరగలేదు ఆ కారణంగా వసతులు కానీ అందుకు కావలసిన పరికరాలు కాని పూర్తి కానీ కారణంగా ఒక్క బ్యాచ్ తోనే నడుస్తున్న మెడికల్ కళాశాలలకు పూర్తికాని అంశాలు వాటి స్థితిగతులు పరిశీలించటం జరిగింది. అందుబాటులో ఉన్న సదుపాయాల పరిశీలన, వైద్య విభాగాల అధిపతులతో సమీక్ష అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సందర్శించారు, వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.. మెడికల్ కళాశాల క్లాస్ రూమ్లు, మెడికల్ ల్యాబ్, హాస్టల్ వసతి తదితర వాటిని తనిఖీ చేశారు.. అక్టోబర్ నాటికి పూర్తవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.. వైద్య కళాశాలలో ఫిజియాలజీ, అనాటమి, హేమాటలజి, ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్ ఇతర విభాగాలను సందర్శించారు.. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా మెడికల్ కళాశాల సుపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు.. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీగా అందుబాటులో ఉన్న సౌకర్యాలు ఇంకనూ కొత్తగా సమకుర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి మెడికల్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు, వివరాలు అడిగి తెలుసుకున్నారు.. మెడికల్ కళాశాలకు మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు.. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని మెడికల్ కళాశాల సుపరింటెండెంట్ వారికి ఆదేశించారు.. ఈ నివేదిక అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు..ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తేవాలని సూచించారు.. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తుందని అన్నారు... కూటమి ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు...అన్ని విభాగాల పనితీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వైద్య సేవల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు.. తాను క్రమం తప్పకుండా మెడికల్ కాలేజ్ ను తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.. అల్లూరి సీతారామరాజు జిల్లా మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో అందించనున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు.. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తద్వారా అనుమతుల మంజూరిలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సూచించారు... వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు అసిస్టెంట్ అసోషియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు.. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే వాటి వివరాలను సమర్పించాలని కళాశాల సిబ్బందికి సూచించారు.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు,కిట్లంగి. పద్మ, జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల.దివ్యలత, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొర్ర కమల్ హాసన్, ఐటీ టీమ్ కో-ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్, పాడేరు మండల అధ్యక్షులు నందోలి.మురళీ కృష్ణ,టౌన్ ప్రెసిడెంట్ మజ్జి. నగేష్,కార్యనిర్వహణ సభ్యులు వంపూరు. సురేష్, పాడేరు మండల నాయకులు మజ్జి సత్యనారాయణ, కుంచె. దేవేంద్ర ప్రసాద్, అయ్యప్ప పాత్రుడు, వంపూరు రమేష్, ఈశ్వర్, సత్తిబాబు, ఎన్.సిసి.కాంట్రాక్టు సిబ్బంది మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేటలో ఘనంగా అల్లూరి సీతారామరాజు128 వ జయంతి వేడుకలు

**అల్లూరి జిల్లా/ఆకాంక్ష జూలై 4:** అల్లూరి జిల్లా హుకుంపేట కేంద్రంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి వేడుకలు జై భీమ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జయంతి పురస్కరించి మండల పరిధిలో గల పేద మహిళలకు, పురుషులకు ఉచితంగా చీరలు, శాలువాలు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా, ఈ మహోన్నతమైన కార్యక్రమంకు హాజరైన పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు మాట్లాడుతూ ముందుగా జై భీమ్ జర్నలిస్ట్ సోదరులకు మేము జీవితాంతం రుణపడి ఉంటామని, ఎందుకంటే స్వాతంత్ర సమరయోధుడు అది మన మన్యం బిడ్డ అల్లూరి సీతారామరాజు వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా చేసుకుంటాం. కానీ నేడు ఆయన జన్మదినం పురస్కరించి పేదలకు ఉచితంగా వస్త్ర దానం తో పాటు సేవా కార్యక్రమాలు చేయడం నిజంగా చాలా ఆనందకరమైన విషయం అని, ఆనందకరం కాదు ఒక గొప్ప విషయం అని అన్నారు. మనం నేడు ఇంత స్వేచ్ఛ జీవితం కొనసాగిస్తున్నామంటే దానికి కారణం మన స్వాతంత్ర్య సమరయోధులని ఆనాడు ఎంతోమంది పోరాట యోధులు ప్రాణ త్యాగాలు చేసి మనకు స్వాతంత్రం తీసుకు రావడం వలనే మనం నేడు బానిస బ్రతుకులు వీడి స్వాతంత్రంగా బ్రతుకుతున్నామని, ఆ పోరాటయోధుల్లో మన ప్రాంతం మన మన్యం ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు కీలక పాత్ర పోషించారని అటువంటి విప్లవ వీరులు మన వాసి కావడం మన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. మనకు బానిస బ్రతుకులు నుండి విముక్తి కల్పించి ఇంత స్వేచ్ఛ జీవితం కల్పించిన ప్రతి పోరాట యోధుడుకు ప్రతి పౌరుడు గౌరవించాలని ముఖ్యంగా వారి వర్ధంతి, జయంతి కార్యక్రమాలు విధిగా చేసి వారిని స్మరించుకోవాలని అన్నారు. అలాగే మరొకసారి ఇంతటి మంచి సేవా కార్యక్రమం చేపట్టిన జై భీమ్ జర్నలిస్టుల సంఘం వారికి ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో ఈ సంఘం ద్వారా ప్రజల సమస్యలు వెలుగులోకి తీసుకువచ్చి అవి పరిష్కారం అయ్యేలా చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.



# బాలసముద్రం పంచాయతీలో గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**తనకల్లు, ఆకాంక్ష:** తనకల్లు మండలంబాలసముద్ర పంచాయతీ గ్రామ కమిటీ ఎన్నిక మాజీ సర్పంచ్ గోవింద్, హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం,క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున,సర్పంచ్ బుగి డే చంద్ర,మల్లెపూల రవి ఆధ్వర్యంలోనూతన కమిటీని సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కోరే మహేష్,ఉపాధ్యక్షులుగా పులికంటి నరసింహులు,ప్రధాన కార్యదర్శిగా టి శ్రీనివాసులు, కోశాధికారిగా ఎం మంజునాథను ఎన్నుకున్నారు అదేవిధంగా మిగతా సభ్యులు టి రామానుజులు, ధనలక్ష్మి,జుబేదా,నారాయణరెడ్డి, మస్తాన్,ఎస్సీ రామానుజులు ఎన్నుకున్నారు ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించే బాధ్యత గ్రామ కమిటీ సభ్యులకు ఉంటుందని అదేవిధంగా శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో ?4,000 పింఛను మహిళలకు ఉచిత గ్యాస్,ఉచిత ఇసుక విధానం,మెగా డీఎస్సీ తల్లికి వందనం రైతులకు సబ్సిడీ డ్రిప్పులు ఇవన్నీ కూడా ప్రజల్లేకి తీసుకుపోవాల్సిన బాధ్యత గ్రామ కమిటీ సభ్యులకు ఉంటుందని వివరించాల్సిన బాధ్యత మీ పైన ఉంటుందని అదేవిధంగా దగ్గర్లో శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ బాలసముద్రం పంచాయతీలో ప్రోగ్రాం ఉంటుంది ఆ కార్యక్రమనికి 17 గ్రామ పంచాయతీలో ఉన్న కార్యకర్తలు తరలి వచ్చి ఘన స్వాగతం పలకాలని మిమ్మల్ని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో రజక సాధికార కమిటీ అధ్యక్షులు మీ రాశి వేమ నారాయణ,బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జి వెంకటరమణ,శంకరప్ప,వినోద్, నాయక్,వేణు తెలుగుదేశం నాయకులు వేణుగోపాల్ నాయుడు,పూజారి కిష్టన్న,కొట్టి శ్రీనివాసులు, జమ్ము శివ,గణేష్, నాగార్జున,రెడ్డప్ప,ధనలక్ష్మి, మంజుల,తెలుగు యువత నాయకులు కుమార్,కిషోర్, కుమార్ గౌడ్, రమణ,వెంకటేష్, గణేష్,రామానుజులు,మస్తాన్,నారాయణరెడ్డి, గోపాల్,ఎస్సీబాలినేని రవి,తదితరులు పాల్గొన్నారు

# నేడు తనకల్లు చౌడేశ్వరి దేవాలయంలో సుపరిపాలన తొలి అడుగు గురించి ట్రైనింగ్ కర్యక్రమం

## క్లస్టర్ ఇంచార్జ్ పిజి మల్లికార్జున పిలుపు



**తనకల్లు, ఆకాంక్ష :** కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు శనివారంఉదయం 10.00 గంటలకు తనకల్లు మండలంలోని క్లస్టర్ ఇంచార్జ్ లు, క్లస్టర్ కో ఇన్చార్జులు యూనిట్ ఇన్చార్జులు, యూనిట్ కో ఇంచార్గులు, బూత్ కన్వీనర్లు బూత్ కో కన్వీనర్లు కు తనకల్లు చౌడేశ్వరి దేవాలయం లో "" సుపరిపాలనలో తొలి అడుగు """"కార్యక్రమం గురించి ట్రైనింగ్ ఉంటుంది. కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరు కావలెనని అన్నారు.

# వంగవీటి మోహన రంగా కు ఘన నివాళులర్పించిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం, ఆకాంక్ష :** రంగా బడుగు బలహీన వర్గాల కోసం పోరాటంలో అసువులు బాసారని పేదవాడి గూడు కోసం తన ప్రాణాలను అర్పించారని తెలిపారు. ఈ సందర్భంగా మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల జీవితం 40 తరాలకు గుర్తుండేలా చరిత్ర సృష్టించిన వంగవీటి మోహన రంగా జయంతిని పురస్కరించుకుని పలు సెంటర్లలో ఏర్పాటుచేసిన రంగా విగ్రహాలకు పూలమాలలను వేసి ఘనంగా నివాళులర్పించామన్నారు.రంగా బడుగు బలహీన వర్గాల కోసం పోరాటంలో అసువులు బాసారని పేదవాడి గూడు కోసం తన ప్రాణాలను అర్పించారని తెలిపారు.రామాలయం లేని గ్రామం రంగా విగ్రహం లేని వీధి లేవు అంటూ కుల మతాలకు అతీతంగా రంగాను అభిమానించి విగ్రహాలను ఏర్పాటు చేసి జయంతులు వర్ధంతిలు నిర్వహించడం ఒక్క వంగవీటి మోహన రంగాకె ఆ గౌరవం దక్కిందన్నారు.భారతదేశవ్యాప్తంగా 2 లక్షల పైచిలుకు విగ్రహాలను అభిమానులు ఏర్పాటు చేయడం రంగా పట్ల అభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కలయిక ప్రతినిధులు వివిధ సంఘాలకు చెందిన కార్మిక నాయకులు రంగా అభిమానులు పాల్గొన్నారు.

# కాలు కోల్పోయిన బాధితుడికి త్రిచక్ర వాహన సదుపాయం

**మచిలీపట్నం, ఆకాంక్ష :** రాష్ట్ర అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఇటీవల గోడ కూలి ప్రమాద బారిన పడి కాలు కోల్పోయిన "పేరు బోయిన రామాంజనేయులు" కు ఎన్నారై "చలమలశెట్టి బాలాజీ" త్రిచక్ర వాహనాన్ని ఏర్పాటు చేసి డీసీఎంఎస్ చైర్మన్" బండి రామకృష్ణ" చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రమాద బారిన పడి కాలు కోల్పోయిన రామాంజనేయులుకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహకారం తాను అందజేసినట్లు తెలిపారు. శుక్రవారం రంగా జయంతిని పురస్కరించుకుని చిలకలపూడి సెంటర్లో ఎన్నారై చలమలశెట్టి బాలాజీ ఏర్పాటు చేసిన త్రిచక్ర వాహనాన్ని బాధితుడికి అందజేశామని ప్రభుత్వపరంగా సహకారం అందించి చిరు వ్యాపారం చేసుకునేలా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలయిక ప్రతినిధులు జనసేన పార్టీ నాయకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.


# జీవితంలో ఏ రంగంలోనైనా పై స్థాయికి ఎదగాలంటే కష్టపడాలి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




**మచిలీపట్నం, ఆకాంక్ష :** జీవితంలో ఒక ఉన్నత లక్ష్యం ఎంచుకొని దానికి అనుగుణంగా కష్టపడి సాధన చేసి అక్కడికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిల్లలకు ఉద్బోధించారు.శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో ప్రధానమంత్రి కేర్ పథకం కింద కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి గుర్తించిన పిల్లలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి బాగోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సంరక్షకులు సరిగా చూసుకుంటున్నారా లేదా, బాగా చదువుతున్నారా లేదా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో ఏ రంగంలోనైనా పై స్థాయికి ఎదగాలంటే కష్టపడాలన్నారు. కష్టపడితే ఏమైనా సాధించవచ్చన్నారు.విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యమని అందులో విజయం దక్కకపోయినా నిరాశ చెందరాదని మరో రూపంలో మంచి భవిష్యత్తు ఉంటుందని భావించి ముందుకు సాగాలన్నారు. చెడు అలవాట్లకు లోను కాకుండా ఒక పని పైన లక్ష్యం నిర్ధారించుకుని అందుకు అనుగుణంగా సాధన చేయాలన్నారు. కొన్నిసార్లు అనుకున్నది అనుకున్నట్లుగా జరగదని చెబుతూ దేవుడు ప్రతి ఒక్కరికి ఏదో ఒక అవకాశం కల్పిస్తారని దాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.ఈ సందర్భంగా సాఫ్ట్వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, శ్వేత విప్లవ పితామహుడు అమూల్ కంపెనీ నిర్వాహకులు వర్గీస్ కురియన్ ఎలా ఉన్నత స్థాయికి చేరుకున్నారో వారి జీవిత విశేషాలను సోదాహరణంగా వివరించారు .చరవాణి తో చాలా జాగ్రత్తగా ఉండాలని అవసరం అయితేనే వాడాలని చాలావరకు దాన్ని దూరంగా ఉంచితేనే జీవితంలో ఎంతో సాధించే అవకాశంతో పాటు చాలా సమయం వృధా కాకుండా ఉంటుందన్నారు .మానసిక వ్యాధి నిపుణుల అధ్యయనంలో చరవాణి వాడటం వలన మన మేదస్సు సరిగా పనిచేయకపోవడం జరుగుతుందన్నారు .చరవాణి వాడటం వలన ఆరోగ్యం దెబ్బతింటుందని ముఖ్యంగా కళ్ళు దెబ్బ తింటాయన్నారు. యువతీ యువకులు యుక్త వయసులో కొంత ఆకర్షణకు గురై ప్రేమ వ్యవహారాల్లో చిక్కుకుంటారని దానితో విలువైన సమయం వృధా అవుతుందన్నారు. ఆ భావనలను అధిగమిస్తే జీవితంలో విజయం వారి సొంతం అవుతుందన్నారు. ఉద్యోగం వచ్చాక నచ్చిన వారిని పెళ్లి చేసుకోవచ్చని అంతవరకు వాటి జోలికి వెళ్లకుండా ఆగాలన్నారు. అందరికీ మంచి భవిష్యత్తు ఉండాలని సందర్భంగా ఆకాంక్షిస్తున్నానన్నారు. ఆ పిల్లల కుటుంబ వివరాలను పూర్తిగా తీసుకోవాలని మీ4 కార్యక్రమంలో భాగంగా మంచి మార్గదర్శకులకు వారిని అనుసంధానం చేసి వారి మంచి భవిష్యత్తుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ ఆ పిల్లలతో గ్రూప్ ఫోటో దిగారు.తదుపరి కలెక్టరేట్లోని విసి హాల్లో ఆ పిల్లలు, వారి సంరక్షకులతో కలిసి జిల్లా కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎంఎన్. రాణి, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా సమన్వయ అధికారి రవికాంత్, ఐసిడిఎస్ డిసిపిఓ ఇంచార్జ్ మధుబాబు, ఎన్ఐసి పిఓ ప్రశాంతి పలువురు సిడిపివోలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- సమస్యల పరిష్కారం కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వినతి పత్రాలు అందజేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని సానుకూలత వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




**ఏలూరు, ఆకాంక్ష :** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతి సచివాలయం బ్లాక్ నంబరు-1లో శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్వయంగా కలిసి వినతి పత్రాలు అందజేశారు.

### నాయి బ్రాహ్మణల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించండి.

పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ద్వారక తిరుమలలో నాయి బ్రాహ్మణల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని, నాయి బ్రాహ్మణ విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు ఎంపీ విధులు కేటాయిస్తామని తాను హామీ ఇచ్చానని, ద్వారక తిరుమల గ్రామ పరిధిలో సర్వే నెం.47లో ఎంపిక చేసిన 0.63 ఎకరాల కొండ పోరంబోకు భూమిని జీవో నంబరు 571 నిబంధనలను మినహాయిస్తు కేటాయించాలని ఎంపీ విన్నవించారు. మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.

### విద్యుత్ సమస్య పరిష్కారానికి విజ్ఞప్తి..

పోలవరం నియోజకవర్గం పర్యటన సందర్భంగా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో తరచూ కరెంట్ పోతుందని, ప్రత్యామ్నాయ సరఫరా లేదని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని, కూనవరం నుంచి వేలేరుపాడు వరకు గోదావరి నదిని దాటి 12 కి.మీ. 33 కె.వి లైన్ వేయడానికి రూ.4 కోట్లు ఖర్చు అవుతుందని, వేయడం ఖర్చుతో కూడుకుందని, ప్రస్తుతం మొత్తం 7 సబ్స్టేషన్లు ఒకే ఫీడర్ మీద చాలా పొడవుగా ఉండటంతో అంతరాయం ఏర్పడుతుందని, వర్షాకాలంలో లైన్ నీటిలో మునిగిపోతుందని, ప్రత్యామ్నాయంగా కూనవరం వద్ద ఉన్న ఫీడర్లో లోడ్ తక్కువగా ఉందని, అక్కడి నుంచి కొత్త లైన్ వేయడం వల్ల సమస్య పరిష్కారానికి అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. మంత్రివర్గ సమావేశంలో చర్చించి ప్రభుత్వ రంగ చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

### పెదవేగి పామాయిల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని విన్నపం.

ఏలూరు జిల్లా పెదవేగి మండలంలో ఉన్న పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనపై రైతులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని, ఈ యూనిట్ పై ఆధారపడి 10 వేల మంది పామాయిల్ రైతుల జీవనం సాగిస్తున్నారని, రైతుల విజ్ఞప్తిని పరిగణలో తీసుకుంటూ యూనిట్ను ఆధునీకరించి ప్రభుత్వ యాజమాన్యంలో కొనసాగించాలని ఎంపీ కోరారు. దీనికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.

### పొగాకు రైతులను ఆదుకోవాలని వినతి.

ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సాగుచేసే పొగాకుకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉన్నందున ఈ ఏడాది ప్రభుత్వం 48 మిలియన్ కిలోలకు మాత్రమే అనుమతిచ్చిందని, రైతుల విజ్ఞప్తి మేరకు 58.25 మిలియన్ కిలోల పొగాకు పంటకు అనుమతి ఇవ్వాలని, గతేడాది రూ.411 ఉండగా, ఇప్పుడు రూ.220కి పడిపోయిందని, తక్కువ గ్రేడ్ పొగాకు ప్రభుత్వం కొనుగోలు చేయడంతో పాటు బోర్డులో ఖాళీగా ఉన్న ఉద్యోగుల పోస్టులను భర్తీ చేయాలని, ఒక్క ఎకరానికి రూ.3 లక్షల ఖర్చు అవుతున్నందున కనీసం కిలోకు రూ.350/- మద్దతు ధర చెల్లించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. ప్రస్తుత ఏడాదికి అనుమతించిన మేరకే రైతుల సాగు చేయాలని, వచ్చే ఏడాది నుంచి పెంపు విషయాన్ని పరిగణలోకి తీసుకుంటూ రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలత వ్యక్తం చేశారు. కాలం గుణంగా వచ్చే మార్పుల హెచ్చుతగ్గులను పరిగణలోకి తీసుకుంటూ 10 శాతం పెంపునకు ఉన్న అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతులకు భరోసా ఇచ్చారు.

# ఆయిల్ బాల్స్ విడుదల



**పులివెందుల జులై 4 పులివెందుల జులై 4 (ఆకాంక్ష ):** పులివెందుల పట్టణ పరిధిలోని ఎర్రగుడి పల్లె ప్రాంతంలోని నీటి కుంటలో ఆయిల్ బాల్స్ ను శుక్రవారం విడుదల చేశారు. జాతీయ డెంగ్యూ మాస ఉత్సవం ఫ్రైడే ఫ్రైడే సందర్భంగా దోమ కాటు వల్ల సంభవించే వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు ఆయిల్ బాల్స్ ను తయారు చేశామన్నారు. ఈ బాల్స్ ను మురుగు నీటిలో వర్షపు నీరు చేరే ప్రదేశాల్లో పడవేశామన్నారు. నీరు నిలిచిన ప్రదేశాలలో దోమల నిర్మూలన చర్యల్లో భాగంగా లార్వా ని నివారించేందుకు ఆయిల్ బాల్స్ ఉపయోగపడతాయన్నారు. చమురు నీటి పైన ఒక చిన్న పొరలాగా ఏర్పడి దోమల లార్వా పుట్టుక దశలోనే తొలగించబడుతుందన్నారు. దోమల నివారణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే పలు గ్రామాలలో ఆయిల్ బాల్స్ ని వేయించినట్లు తెలిపారు. ప్రజలు కూడా వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా చెత్తాచెదారం మురికి కాలువల్లో వేయకుండా సహకరించాలని సిద్దయ్య కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, శేషగిరి నాయక్, నాగమణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఓదెలలో రోడ్డు ప్రమాదం

## సిమెంట్ లారీ ఢీకొని యువకుడు మృతి...



**ఓదెల,పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో గురువారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామానికి చెందిన రాపర్తి రాజు యాదవ్ (38) అనే యువకుడు కావేరి సీడ్స్ సంస్థలో అగ్రి ఎంప్లాయిగా పని చేస్తున్నాడు.ఉద్యోగ అవసరాల కోసం ఓదెల నుండి పెగడపల్లి వెళ్తుండగా, ఉదయం సుమారు 9 నుంచి 10 గంటల మధ్య ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న బైక్‌ను వెనుక నుంచి వచ్చిన సిమెంట్ లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య శిరీష, ఇద్దరు కుమారులు రిషి కుమార్, లడ్డు ఉన్నారు. సమాచారం అందుకున్న పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఓదెల మండలంలో 100% సబ్సిడీపై కంది, మినుముల కిట్‌ల పంపిణీ



**ఓదెల, పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్):** ఓదెల మండలంలోని వివిధ రైతు వేదికల ద్వారా రైతులకు 100 శాతం సబ్సిడీపై కంది, మినుముల విత్తన కిట్‌లను పంపిణీ చేసినట్టు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. ఈ కిట్‌ల ద్వారా రైతులు ఖర్చు లేకుండా నాణ్యమైన విత్తనాలను పొందనున్నారని ఆయన వివరించారు. వర్షాకాలంలో కంది, మినుము వంటి పప్పుదినుసుల సాగు చేయదలచుకున్న రైతులు తమ వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ విధానంతో రైతులకు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడమే కాక, పంటల దిగుబడి పెంపు సాధ్యమవుతుందని భాస్కర్ తెలిపారు.

# స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు మరువలేనివి...

## రామగుండం-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు వ్యాఖ్యలు...



**రామగిరి,పెద్దపల్లి జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. శుక్రవారం జీ.యం కార్యాలయంలో నిర్వహించిన రోశయ్య 92వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జీ.యం మాట్లాడుతూ, రోశయ్య ఉమ్మడి రాష్ట్రానికి 15వ ముఖ్యమంత్రిగా సేవలందించారని, ఆర్థిక మంత్రి హోదాలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనత సాధించారని తెలిపారు. ఆయన సుమారు 55 సంవత్సరాలపాటు క్రియాశీల రాజకీయాల్లో చురుకుగా ఉండి, వివాద రహిత రాజకీయ నేతగా గుర్తింపు పొందారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం గవర్నర్‌గా కూడా సేవలందించిన ఘనత ఆయనకేనన్నారు. రోశయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు ఎం. రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘ ప్రతినిధి గ్రంధి శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ వై.వి. శేఖర్ బాబు, ఎస్వోటుజియం సభ్యులు ఎం. రామ్మోహన్, బండి సత్యనారాయణ, సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాదరావు, సివిల్ డీజీయం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, సర్వే అధికారి జనార్ధనరెడ్డి, ఎస్టేట్స్ అధికారి కె. ఐలయ్య, సెక్యూరిటీ అధికారి షబిరుద్దీన్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈడీ విచారణకు అల్లు అరవింద్..



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్‌లో అరవింద్‌ను మూడు గంటలపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. 2018-2019లో జరిగిన బ్యాంక్ స్కామ్‌లో ఈడీ విచారణను కొనసాగిస్తోంది. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని భావించిన ఈడీ.. ఈసీఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణను చేపట్టింది. గతంలో బ్యాంక్‌కు సంబంధించి అవకతవకలు జరిగాయన్న అభియోగాలపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతోంది ఈడీ. ఇప్పటికే అల్లు అరవింద్‌ను విచారించిన అధికారులు.. బ్యాంక్ లావాదేవీలు, ఆస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే వారం మరోసారి విచారణకు రావాలని నిర్మాతను ఈడీ అధికారులు ఆదేశించారు.2024లో హైదరాబాద్, కర్నూలు, ఘజియాబాద్‌లోని వివిధ ప్రదేశాలలో సోదాలు చేసిన ఈడీ.. రూ.1.45 కోట్లను సీజ్ చేసింది. నిందితులు రూ.101.48 కోట్ల రుణ నిధులను మోసపూరితంగా మళ్లించారన్న ఆరోపణలకు సంబంధించి ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇందులో అకౌంట్ హోల్డర్స్‌గా ఉన్న వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేస్తున్నారు. ప్రధానంగా బ్యాంక్ యాజమాన్యం ఎలాంటి నిబంధనలు పాటించకుండా, ఆర్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించి రూ.100 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం చేశారనే అభియోగాలపై ఈడీ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

# విప్లవ శక్తిని బలోపేతం చేద్దాం:ఉయఫ్

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం లో దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ..

### రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ పిలుపు...

**కాటారం(ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తొలి అమర వీరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని కాటారం మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం భారత ఐక్య యువజన సమాఖ్య (%ఖ్ఖీ×%) ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న %ఖ్ఖీ×% తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ మాట్లాడుతూ...భూమి కోసం, భుక్తి కోసం, శ్రామిక వర్గ విముక్తి కోసం తెలంగాణలో జరిగిన రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచంలోనే అత్యంత గొప్ప ప్రజా ఉద్యమాలలో ఒకటిగా నిలిచిందన్నారు. కడవెండి గ్రామం వద్ద 1946 జూలై 4న బ్రిటీష్ %ర్శీశీస్త్రవం% కాల్పుల్లో కామ్రేడ్ దొడ్డి కొమురయ్య వీర మరణం చెందడం ద్వారా రైతాంగ పోరాటానికి బలమైన ఆరంభం జరిగింది" అని పేర్కొన్నారు.ఆ పోరాటంలో 4 వేలకు పైగా అమరుల్కెనట్లు, 4 వేలకు పైగా గ్రామాలు జమీందారి పాలన నుంచి విముక్తమయ్యాయని, దాదాపు 10 లక్షల ఎకరాల భూమి రైతులకు పంచిన చరిత్రను గుర్తుచేశారు. "దున్నే వాడికే భూమి" అనే నినాదంతో అప్పటి యువత పోరాడినట్లు, నేటి యువత కూడా ఉద్యోగాలు, ఉపాధి కోసం ఉద్యమ రంగంలోకి రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

### మోడీ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడిన అక్కల బాపు యాదవ్...

"ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కింది. కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగాన్ని అమ్మకానికి పెట్టింది. అంబానీ, ఆదానీలకు మేలు చేసే విధానాలతో మామూలు యువకుడి జీవితాన్ని అగాధంలోకి నెట్టేస్తోంది" అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మంతెన టోనీ, మురళి, సారయ్య, లింగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే

## ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో ఖర్గే

- ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ భయపడలేదు
- క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని



**తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష న్యూస్) :** ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ భయపడ లేదని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే గుర్తు చేశారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్రం ఇస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ రాష్ట్రానికి మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించారన్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు.ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ ప్రధానిగా భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు.రాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు.

# ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా..

- రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధం
- బీఆర్ఎస్, బీజేపీ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి సవాల్




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణ మాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోందన్నారు సీఎం. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిలబడి, సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే దిశగా పనిచేస్తోందన్నారు.

### రైస్ ఉత్పత్తి, కొనుగోలు

ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల రైస్‌ను ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ. 9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న సామాజిక న్యాయ విజయ భేరి సభలో సీఎం ఈ మేరకు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతోపాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అసలు మీరు అధికారంలోకి ఎలా వస్తారో మేమూ చూస్తాం ..

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్....

**అమరావతి(ఆకాంక్ష న్యూస్) :** వైసీపీ నాయకులకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. 2029లో అధికారంలోకి వస్తే కూటమి నాయకుల అంతుచూస్తామని వైసీపీ నాయకులు అంటున్నారని ఆయన ప్రస్తావించారు. అసలు మీరు అధికారంలోకి రావాలి కదా.. మీరు అధికారంలోకి ఎలా వస్తారో మేమూ చూస్తామని హెచ్చరించారు. ప్రకాశం జిల్లా నరసింహపురంలో తాగునీటి పథకానికి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. వైసీపీ నాయకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఈ సందర్భంగా కూటమి పార్టీల మధ్య విబేధాలపై పవన్ కల్యాణ్ స్పందించారు. కూటమిలో తనకు, చంద్రబాబుకు మధ్య స్పష్టత ఉందని తెలిపారు. ఎవరి పాత్ర ఏంటనేది తమకు స్పష్టంగా తెలుసని అన్నారు. కూటమిలో కొన్ని విబేధాలు ఉంటే ఉండొచ్చని.. నాయకులు తిట్టుకుంటూ పొడుచుకుంటూ ఉండకూడదని సూచించారు. తమపై ఎంతో నమ్మకంతో ఏపీ ప్రజలు బాధ్యత పెట్టారని తెలిపారు. కూటమిలో ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ కాదని అన్నారు. ఒకరిని ఒకరు గౌరవించుకోవాలని సూచించారు. తామూ ఏ పార్టీని తగ్గించి మాట్లాడలేదని స్పష్టం చేశారు. అన్ని వేళ్లు ఒకలా ఉండవని.. కానీ అన్ని వేళ్లూ కలిస్తేనే పిడికిలి అని తెలిపారు.వ్యక్తిగతంగా తనకు ఎవరిపై కక్ష ఉండదని పవన్ కల్యాణ్ తెలిపారు. గత ప్రభుత్వం జల జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని అన్నారు. రౌడీయిజం, గూండాయిజంతో భయపెట్టి వేధించారని ఆరోపించారు. మంచినీటిని అందించాలన్న ధ్యాస కూడా గత పాలకులకు లేదని విరుచుకుపడ్డారు. గత పాలకులు లక్షల కోట్లు అప్పులు పెడితే వాటన్నింటినీ తట్టుకుని ఇవాళ ముందుకెళ్తున్నామని చెప్పారు. వైసీపీ హయాంలో ఎక్కడ ఖాళీ భూములు కనిపించినా వాటిని దోచేశారని ఆరోపించారు. ఆక్రమణకు గురైన ఆలయ భూములను తిరిగి వెనక్కి తీసుకునే ప్రక్రియ ప్రారంభించామని, వాటికి రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని స్పష్టం చేశారు.

# ఖర్గే రాష్ట్ర పర్యటన ఉద్దేశ్యం “రాజకీయ కంటితుడుపు కోసమే


**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాష్ట్ర పర్యటన ఉద్దేశ్యం “రాజకీయ కంటితుడుపు” మరియు “పార్టీ విఫలమైన వాగ్దానాలను కప్పిపుచ్చడానికి చేసిన తీరని ప్రయత్నం” అని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ యూనిట్ అభివర్ణించింది. ఖర్గే రాష్ట్ర పర్యటన వల్ల గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన “ఆరు హామీల” అమలు కోసం వారు ఇంకా ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రజలకు ఖర్గే పర్యటన ఎటువంటి ప్రబావాన్ని కలిగించలేదని బీజేపీ రాష్ట్ర ప్రధాన ప్రతినిధి మరియు మీడియా ఇన్‌చార్జ్ ఎన్ వీ సుభాష్ అన్నారు.“కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలకు పైగా అయ్యింది, అయినప్పటికీ దాని ప్రధాన వాగ్దానాలలో ఒక్కటి కూడా నెరవేరలేదు. సోనియా మరియు రాహుల్ గాంధీ వంశపారంపర్యులు ప్రజలను తప్పుదారి పట్టించారు, ఇప్పుడు వారికి మరింత చెత్త వాక్చాతుర్యం అందిస్తున్నారు” అని సుభాష్ అన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఖర్గే



విశ్వసనీయతను ఆయన మరింతగా ఎగతాళి చేశారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య జరుగుతున్న నాయకత్వ పోరులో జోక్యం చేసుకునే అధికారం తనకు లేదని కాంగ్రెస్ చీఫ్ స్వయంగా అంగీకరించడాన్ని ఆయన ఎత్తి చూపారు. “ఖర్గే తన సొంత రాష్ట్రంలోని సమస్యలపై మాట్లాడలేనని చెప్పినప్పుడు, తెలంగాణ సమస్యలను పరిష్కరించడానికి ఆయనకు ఏ అధికారం ఉంది? ఇది ఆయన నిజమైన నియంత్రణ లేని వ్యక్తి అని నిర్ధారిస్తుంది” అని ఆయన అన్నారు. స్థానిక స్థాయిలో ఫలితాలను ఇవ్వకుండా ఇలాంటి సందర్శనలు చేయడం ద్వారా కాంగ్రెస్ “జుమ్లాలు మరియు టోకెనిజం”లకు పాల్పడుతోందని సుభాష్ ఆరోపించారు. “ఈ సందర్శన స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ప్రజా సంబంధాల స్టంట్ తప్ప మరొకటి కాదు. ప్రజలు నాటకీయతను అర్థం చేసుకోవాలి మరియు నెరవేర్చని వాగ్దానాల గురించి ఖర్గేను ప్రశ్నించాలని సుభాష్ రాష్ట్ర ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్రాల అంతటా కాంగ్రెస్ ప్రభుత్వాల పట్ల పెరుగుతున్న ప్రజా నిరాశను ఎత్తిచూపుతూ, హిమాచల్ ప్రదేశ్ మరియు కర్ణాటకలో కూడా దుష్పరిపాలన పార్టీ ముఖ్య లక్షణంగా మారిందని సుభాష్ అన్నారు. “కాంగ్రెస్ ఎంతకాలం తన కాళ్ళను లాగగలదని అనుకుంటుంది? ప్రాథమిక హామీలు నెరవేర్చబడటానికి ప్రజలు ఐదు సంవత్సరాలు వేచి ఉండాలని వారు ఆశిస్తున్నారా? తెలంగాణ ఓటర్లు కోపంగా ఉన్నారు మరియు రాబోయే స్థానిక పౌర ఎన్నికలలో వారు బ్యాలెట్ ద్వారా మాట్లాడతారు” అని ఆయన హెచ్చరించారు. ఖర్గే పర్యటన సందర్భంగా తెలంగాణ ప్రజలు తమ అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేయాలని మరియు కాంగ్రెస్ నాయకత్వాన్ని జవాబుదారీగా ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

# థాయ్‌ల్యాండ్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు

## ప్రధాని పదవి నుంచి వైదొలిగి.. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పెటంగటార్న్ షినవత్రా



**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** థాయ్‌ల్యాండ్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఆ దేశ ప్రధాని పెటంగటార్న్ షినవత్రా పై వేటు పడిన విషయం తెలిసిందే. దీంతో ఆమె స్థానంలో మరో నేత తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం దేశ మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించారు ఇందులో ప్రధాని పదవి పోగొట్టుకున్న పెటంగటార్న్ షివత్రాకు కూడా చోటు కల్పించారు. ఆమె కొత్త కేబినెట్‌లో మంత్రిగా చేరారు.థాయ్‌ల్యాండ్ రాజు మహా వజ్రలాంగ్‌కోర్న్ ఆమోదంతో గురువారం పెటంగటార్న్ షినవత్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెకు సాంస్కృతికశాఖ బాధ్యతలను అప్పగించారు. ఇక థాయ్‌ల్యాండ్‌కు ఒక్కరోజు తాత్కాలిక ప్రధానిగా సూరియ జంగ్‌రుంగ్‌రియాంగ్‌కిట్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ప్రస్తుతం హోంమంత్రిగా ఉన్న ఫామ్తామ్ వెచాయచాయ్‌కి తాత్కాలిక ప్రధాన మంత్రి బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### కొంపముంచిన ఫోన్‌కాల్..

థాయిల్యాండ్ ప్రధాని పెటంగటార్న్ షినవత్రా పై వేటు వేశారు. ఆ దేశ రాజ్యాంగ కోర్టు ఇవాళ ఆ సస్పెన్షన్ విధించింది. ఓ ఫోన్ సంభాషణలో కంబోడియా మాజీ అధినేత హున్‌సేన్‌ను ‘అంకుల్’ అని సంబోధించిన పీతోంగ్‌టార్న్.. తమ దేశ సైనిక కమాండర్‌ను తన విరోధి అని పేర్కొనడం వివాదానికి దారితీసింది. దేశ సరిహద్దుల్లో కంబోడియాతో ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో స్వయంగా ప్రధాని తమ దేశ సైనిక కమాండర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడంపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది.దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. కంబోడియాతో జరిగిన దౌత్య వ్యవహారంలో ప్రధానమంత్రిగా నైతికతను ఉల్లంఘించారని చెప్పడానికి తగిన ఆధారాలున్నాయని కోర్టు పేర్కొన్నది. ప్రధానమంత్రి పదవి నుంచి తప్పిస్తూ రాజ్యాంగ కోర్టు 7-2 తేడాతో తీర్పును వెలువరించింది. కంబోడియాతో బోర్డర్ చర్చలు నిర్వహిస్తున్న వేళ.. షినవత్రా తన విలువలు మరిచినట్లు కన్జర్వేటివ్ సేనేటర్లు ఆరోపించారు. రాజ్యాంగ తీర్పును సవాల్ చేస్తూ మరో 15 రోజుల్లోగా ప్రధాని షినవత్రా తన వాదనలను వినిపించుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఆమె కేసును డిస్మిస్ చేస్తారు. ఒకవేళ పెటంగటార్న్ షినవత్రాను డిస్మిస్ చేస్తే, ప్రధాని బాధ్యతల నుంచి సస్పెండ్ అయిన రెండో వ్యక్తిగా ఆమె నిలుస్తారు.

# రాహుల్ చేసిన ద్రోహంపై నిలదీసేందుకు వచ్చిన నిరుద్యోగులను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య

**తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష న్యూస్) :** ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన ద్రోహంపై నిలదీసేందుకు వచ్చిన నిరుద్యోగులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్ రెడ్డికి నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు.అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీని పిలిపించి మరీ నిరుద్యోగులతో చాయ్ పే చర్చ పెట్టిన రేవంత్‌కు గద్దెనెక్కిన తరువాత జాబ్ క్యాలెండర్ అసలు గుర్తే లేదా..? చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో నిరుద్యోగులు హైదరాబాద్ రాకుండా ముందుగానే నిర్బంధించడమే దారుణమైతే, ఇవాళ సచివాలయానికి గోడు చెప్పుకునేందుకు వచ్చిన వారిని కూడా అరెస్టు చేయడం దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు.యూత్ డిక్లరేషన్ పేరిట ఢిల్లీ పెద్దలను పిలిపించి మరీ మోసం చేసిన రేవంత్ ఏడాదిన్నర కాలంలో పట్టుమని పదివేల ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం నిరుద్యోగులకు వెన్నుపోటు పొడవడమే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రక్రియ పూర్తి చేసిన 60 వేల ఉద్యోగాలకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చి చేతులు దులుపుకున్న చేతకాని ముఖ్యమంత్రిని నిరుద్యోగులు ఎప్పటికీ క్షమించరు. ఓవైపు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలు ఇంకెప్పుడు అని నిరుద్యోగులు ఎదురుచూస్తుంటే, మరోవైపు నిరుద్యోగులు నోటిఫికేషన్లే వద్దంటున్నారని బుకాయించడం కాంగ్రెస్ సర్కారు దిగజారుడుతనానికి నిదర్శనం



అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రికి నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం. చలో సచివాలయం కార్యక్రమాన్ని చేపట్టిన నిరుద్యోగులను అక్రమంగా అరెస్టుచేసి వారి గొంతులు నొక్కలేరు. వెంటనే వారందరినీ బేషరతుగా విడుదల చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను ఇప్పటికైనా నిలబెట్టుకోవాలి. లేకపోతే రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించి రేవంత్ సర్కారు మెడలు వంచుతాం.. కాంగ్రెస్ సర్కారు చేసిన ద్రోహాన్ని గడపగడపకూ తీసుకెళ్లి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెడతాం అని కేటీఆర్ హెచ్చరించారు.

## నీట్ యూజీ 2025 ఫలితాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** నీట్ యూజీ-2025 ఫలితాలను మళ్లీ రిలీజ్ చేయాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఓ ప్రశ్నలో తప్పు తలెత్తిన నేపథ్యంలో ఆ ఫలితాలను మళ్లీ ప్రచురించాలని కోరుతూ పిటీషన్ దాఖలైంది. జస్టిస్ పీఎస్ నర్సింహా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై తీర్పునిచ్చింది. రెండు రోజుల క్రితమే ఇలాంటి పిటీషన్‌ను తిర్కసరించినట్లు ధర్మాసనం తెలిపింది. వ్యక్తిగత పరీక్షలతో డీల్ చేయలేదని కోర్టు చెప్పింది. మల్టిపుల్ కరెక్ట్ ఆన్సర్లు ఉన్న విషయాన్ని అంగీకరిస్తామని, కానీ లక్షల మంది రాసిన పరీక్షల్లో జోక్యం చేసుకోలేమని, ఇదేమీ వ్యక్తిగ కేసు కాదు అని, వేల మంది విద్యార్థులు దీని వల్ల ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది.నీట్ యూజీ పరీక్ష పత్రంలో తప్పుడు ప్రశ్న వచ్చిందని, ఆ తప్పును సరి చేసి, మళ్లీ ఫలితాలను రిలీజ్ చేయాలని కొందరు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కౌన్సింగ్ ప్రక్రియను ఆపేందుకు స్టే ఇవ్వాలంటూ కోర్టును కోరారు. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

# వైద్యసేవలో నిర్లక్ష్యం సహించం

- యాదగిరిగుట్ట పిహెచ్ సి లో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు
- ఫార్మసీలో మందుల కొరత లేకుండా చూడాలి
- ప్రసవాల సంఖ్య పెంచాలి
- అనధికారికంగా గైర్హాజర్ అయిన ల్యాబ్ టెక్నిషియన్ కు షోకాజ్ నోటీసు




**యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) :** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు . సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు.ఆసుపత్రి లో ల్యాబ్, ఫార్మసీ, ఎమర్జెన్సీ వార్డు లను పరిశీలించారు.ఆసుపత్రి లోని అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి ఎంత మంది సిబ్బంది విధులకు హాజరయ్యారని పరిశీలించారు. డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది రెగ్యులర్ గా వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓపి రిజిస్టర్ ని చెక్ చేశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారని ఆసుపత్రి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందుబాటులో ఉండి.. వైద్యం కోసం వచ్చిన వారికి సకాలంలో స్పందించి వైద్యం అందించారు అన్నారు. ఆసుపత్రికి ఎంత మంది గర్భిణి స్త్రీలు వస్తున్నారని, ఎంత మంది చెకప్ చేసుకుంటున్నారని, వాళ్ళకి ట్రీట్మెంట్ సరిగా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ఫార్మసీలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు.ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్ సుగుణ రాజు అనధికారిక గైర్హాజరు కారణంగా షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీసి విద్యార్థులు సమస్యలపై నిరంతర పోరారం

## ఘనంగా బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ జన్మదిన వేడుకలు



**రాజేంద్రనగర్(ఆకాంక్ష న్యూస్) :** శ్రీ వెంకటేశ్వర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రము లో బీసి విద్యార్థులు సమస్యలపై నిరంతర పోరారం కొనసాగిస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# యశోద ఆస్పత్రిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీసిన కవిత



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** యశోద ఆస్పత్రికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేరుకుని కెసిఆర్ ఆరోగ్యంపై ఆరా తీశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జ్వరం, మధుమేహ సంబంధిత సమస్యలతో యశోద ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెసిఆర్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. గురువారం సాయంత్రం స్వల్ప నీరసంతో తమ ఆసుపత్రిలో చేరినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక పరీక్షలలో అధిక బ్లడ్ షుగర్ లెవెల్స్‌తో పాటు తక్కువ సోడియం స్థాయి ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని అన్నారు. మధుమేహం నియంత్రణ కోసం సోడియం స్థాయి పెంచేందుకు పర్యవేక్షిస్తున్నట్లు వైద్యులు వివరించారు. యశోద ఆస్పత్రికి బిఆర్ఎస్ నేతలు భారీగా చేరుకుంటున్నారు. కెసిఆర్ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

# ఆత్మనిర్భర్ కు కోల్ ఇండియా అధిక ప్రాధాన్యం: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఆత్మనిర్భర్ కు కోల్ ఇండియా అధిక ప్రాధాన్యం ఇస్తోందని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఖనిజాల ఉత్పత్తిలో కోల్ ఇండియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కోల్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో కిషన్ రెడ్డి ప్రసంగించారు. స్థానికల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా కోల్ ఇండియా చర్యలు చేపట్టిందని, అత్యాధునిక సాంకేతికత వినియోగించి ఖనిజాల ఉత్పత్తి జరుగుతుందని తెలియజేశారు. ఖనిజాల తవ్వకంలో కోల్ ఇండియా పారదర్శకంగా వ్యవహరిస్తోందని, 500 మినరల్స్ బ్లాక్స్ లో లీజ్ రెన్యువల్ సులభతరం చేసిందని చెప్పారు. లీజ్ రెన్యువల్ కు సింగిల్ విండో సిస్టం అందుబాటులోకి తెచ్చిందని, అరుదైన ఖనిజాల ఉత్పత్తిలోకి కోల్ ఇండియా అడుగు పెట్టిందని కిషన్ రెడ్డి ప్రశంసించారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు .. 63 మంది మృతి



**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** ఉత్తర భారతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురవడంతో వరదలు పొటెత్తాయి. ఈ వరదల కారణంగా 63 మంది చనిపోగా పదుల సంఖ్యలో గల్లంతయ్యారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దాదాపుగా రూ.400 కోట్ల నష్టం వాటిల్లిందని రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ అధికారులు పేర్కొన్నారు. వరదలో మృతిచెందిన వారి సంఖ్య వందకు పైగా ఉంటుందని స్థానిక మీడియా అంచనా వేస్తోంది.మండి జిల్లా నుంచి 17, కాంగ్రా(13), చంబా(06), సిమ్లా(05) ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వంద మందికి పైగా గాయపడినట్టు సమాచారం. భయకరంగా వరదలు పొటెత్తడంతో వందలాది ఇండ్లు ధ్వంసం కావడంతో పాటు 14 వంతెనాలు కొట్టుకొనిపోయాయి. కొన్ని ప్రాంతాలలో కొండచరియలు విరిగిపడడంతో పాటు వేల మంది ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

## మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఇంటి ముందు రోహింగ్యాలు రెక్కీ



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఇంటి ముందు రోహింగ్యాలు రెక్కీ నిర్వహించారు. అందెల శ్రీరాములు ఇంటి ముందు అనుమానాస్పద తిరుగుతున్న ఆరుగురు వ్యక్తులను బిజెపి కార్యకర్తలు, నేతలు గుర్తించారు. వారు పెట్రోల్ బాటిల్, సుత్తి, కట్టర్, ఐరన్ రాడ్స్, బాక్స్ లో పెట్టుకుని తిరుగుతున్నారు. గత కొన్ని రోజులుగా రోహింగ్యాలపై బిజెపి నేత అందెల శ్రీరాములు యాదవ్ ఉద్యమం చేస్తున్నారు. అందెల శ్రీరాములకు ప్రాణహాని ఉందని బిజెపి నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి నేతలు పట్టుకోవడానికి ప్రయత్నించగా వాహనం వదిలి పారిపోయారు. ఐదుగురు వ్యక్తులను గుర్తించి మీర్ పేట పోలీస్ స్టేషన్ కు బిజెపి నేతలు సమాచారం ఇచ్చారు. ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## ఖర్గే పర్యట నేపథ్యంలో గాంధీ భవన్ వద్ద ఏర్పాటుచేసిన ప్లెక్సీలు కలకలం




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్‌లో పర్యట నేపథ్యంలో గాంధీ భవన్ వద్ద ఏర్పాటుచేసిన ప్లెక్సీలు కలకలం సృష్టించాయి. జై బాపు.. హింసే మా ఆయుధం, జై భీం.. ఎస్సీ, ఎస్టీలే మా లక్ష్యం, జై సంవిధాన్.. రాజ్యాంగం అంటే మాకు లెక్కే లేదు.. వంటి స్లోగన్లతో కూడిన ప్లెక్సీలు, పోస్టర్లను గాంధీ భవన్‌తోపాటు ఎల్బీ స్టేడియం, సోమాజిగూడ, నగరంలోని పలు చోట్ల గుర్తుతెలియని వ్యక్తులు ఏర్పాటు చేశారు.దేశంలో రాజ్యాంగ పరిరక్షణే మా ధ్యేయం.. తెలంగాణలో కాంగ్రెస్ రాక్షస క్రీడ చేస్తోంది, ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించడం లేదంటూ వాటిలో పేర్కొన్నారు. ఈ పోస్టర్లు, ఫెక్సీలు వాహనదారులను విశేషంగా ఆకర్షించాయి. వాహనాలు ఆపి మరీ వాటిని చదివారు. పలువురు వాటిని తమ సెల్‌ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి.


## మత్తు పదార్థాల నియంత్రణపై ర్యాలీ




**పులివెందుల జులై 4 (ఆకాంక్ష ):** పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలం ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ కళాశాలలో శుక్రవారం మత్తుపదార్థాల నియంత్రణపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ డ్రగ్స్ అనేవి నిదానంగా ప్రాణాలను హరిస్తాయి అన్నారు. యువత వాటి జోలికి వెళ్లకుండా వాటిని ప్రేరేపించే వ్యక్తుల నుండి జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి పై వారి తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా ఎటువంటి చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పెనుగొండ రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దీప్తి, డాక్టర్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన జన హృదయ నేత
# వంగవీటి 78వ జయంతి వేడుకలు.

**పేద ప్రజల ఇళ్ల పట్టాల కోసం ప్రాణాలర్పించిన మోహన్ రంగా విగ్రహానికి నివాళులు అర్పించిన కాపు ఉద్యమ నేత ఆకుల పేదలకు పండ్లు దుప్పట్లు పంపిణీ.**



**ఆకాంక్ష -రావులపాలెం.** ఘనంగా జరిగిన వంగవీటి జన్మదిన వేడుకలు. పేదల పెన్నిధి మోహన రంగాకి నివాళులు అర్పించిన నాయకులు అభిమానులు పేద ప్రజల గుండె చప్పుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విజయవాడ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహన రంగా 78వ జయంతిని పురస్కరించుకుని రావులపాలెంలో శుక్రవారం నాడు ప్రజా సేవకులు.శ్రీ కష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులు.సీనియర్ రాజకీయ నాయకులు. నందం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో కాపు ఉద్యమ నేత. తెలుగురైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి. అనపర్తి నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ఆకుల రామకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని రావులపాలెంలోని అమలాపురం వెళ్లే రోడ్డులో ఉన్న వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు అభిమానులు నాయకులు నివాళులు అర్పించి జోహార్లు తెలిపారు అనంతరం ఆకుల. నందం.చేతులు మీదుగా నిరు పేదలకు వృద్దులకు దుప్పట్లు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వంగవీటి మన మధ్య భౌతికంగా లేకపోయిన నిత్యం ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా బ్రతికే ఉన్నారన్నారు పేదల ఇళ్ల పట్టాల కోసం అలుపెరుగనిపోరాటం చేసి అమరణ దీక్షకు పూనుకుని సమాజం కోసం పోరాడని ప్రజా నేత మోహన రంగా అని ఆకుల అన్నారు జనం కోసమే నేను ఉన్నానంటూ ముందుకొచ్చిన ఆయన సంకల్పాన్ని ప్రజా ఆదరణ ఎదుగుదల చూసి ఓర్వలేని కొందరు ఆయన్ని పొట్టనపెట్టుకున్నారన్నారు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం సాగించిన మహనీయుడు వంగవీటి చరిత్రలో నిలిచిపోయారన్నారు సమాజంలో పేద ప్రజల కోసం నిలబడ్డ ఆయన చరిత్ర గురించి నేటి యువత తెలుసుకుని ప్రజా సేవలో మంచి మార్గంలో ముందుకు సాగుతు రంగాను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన నందం సత్యనారాయణను సంఘం పెద్దల్ని యువతను రామకృష్ణ అభినందించారు ఈ కార్యక్రమంలో సాధనాల శ్రీనివాస్ (నెంబర్ వన్ శ్రీను). నందం సూర్యనారాయణ ( సూరిబాబు). సిద్దిరెడ్డి శ్రీనివాస్. విళ్ళ రాము. పసుపులేటి రాధాకృష్ణ. కోట చంద్రశేఖర్. అంబటి కిషోర్. గీదా వెంకటేష్. ఆకుల స్వామినాయిడు. గంధం వెంకటేష్. గుర్రాల మోహన్ పలువురు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పోరాట స్ఫూర్తి ప్రధాత అల్లూరి



- **ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**
- **అల్లూరి జయంతి సందర్భంగా నివాళి**

**(ఆకాంక్ష -రాజమహేంద్రవరం )** దేశం కోసం... దేశ ప్రజలకు స్వేచ్ఛ కోసం అతి చిన్న వయస్సులోనే ప్రాణాలర్పించిన గొప్ప పోరాట స్ఫూర్తి ప్రధాత అల్లూరి సీతారామరాజు అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతిని పురష్కరించుకుని క్షత్రియ సేవా సమితి, క్షత్రియ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక జేఎన్ రోడ్డు రామాలయం సెంటర్‌లోని ఆయన విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి... భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి అని నివాళులర్పించారు. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు.. తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారని విచారం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామ రాజు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా చేసిన పోరాటం భారత స్వాతంత్ర్య పోరాటంలో గర్వించదగ్గ అధ్యాయమని, ఆయన దేశభక్తి, ధైర్యాన్ని అందరూ, ముఖ్యంగా యువతరం తెలుసుకోవాలన్నారు. కుల, వర్గ వివక్ష లేకుండా సమాజాన్ని ఏకం చేయడానికి అల్లూరి సీతారామరాజు జీవిత పాత్ర ఒక ఉదాహరణ అని అన్నారు. ఆయనను గిరిజన యోధుడిగా ఇప్పటికీ అందరూ స్మరించుకుంటున్నారని, అదే ఆయనకు నిజమైన గుర్తింపు అని, ఆయన అమరవీరులయ్యే వరకు గిరిజన సమాజ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారన్నారు. అటువంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడి వారసత్వాన్ని గుర్తుంచుకోవడం మనందరి కర్తవ్యమని, అల్లూరి సీతారామరాజు వంటి స్వాతంత్ర్య సమరయోధుల సహకారం గురించి ముఖ్యంగా యువతరంలో అవగాహన కల్పించడానికి మేధావులు, ముఖ్యంగా సామాజిక శాస్త్రవేత్తలు మరియు చరిత్రకారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం నిస్వార్థంగా, నిర్భయంగా పోరాడిన ఆయన స్ఫూర్తి ప్రతిభింబించేలా మన నగరంలోని కంబాల చెరువు వద్ద అల్లూరి... ఆయనతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన ఆయన అనుచరుల ప్రతిమలను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. సమాజం, దేశ ప్రయోజనాల కోసం అల్లూరి సీతారామరాజు విలువలు.. ఆదర్శాలను అందరూ స్వీకరించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాట్ల వెంకటపతిరాజు, దాట్ల భాస్కరరాజు, దంతులూరి సూర్య సుబ్బరాజు, శ్రీకన్య రాజు, కోసూరి చండీప్రియ, పేరిచర్ల సూర్యప్రభావతి, ఎస్ఎన్‌రాజు, దేశిరెడ్డి బలరామనాయుడు, రాజ్‌పుత్, మధు, వసుధ రాజు, రిజిస్ట్రర్ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పై సంస్కరణలు

**ఆకాంక్ష -అమలాపురం,జూలై4:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పారదర్శకం గా అమలు చేసేందుకై పలు సంస్కరణలను తీసుకుని వచ్చిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి తెలిపారు. శుక్రవారం జిల్లా స్థాయి అధికారుల తో సమావేశం నిర్వహించి పి జి ఆర్ ఎస్ మరియు ముఖ్యమంత్రి వర్యుల పర్యటనలో అందిన ముఖ్యమంత్రి హామీ ల పరిష్కార స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సోమవారం ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్న శాఖల జిల్లా అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఒక టేబుల్ ను ఏర్పాటు చేసుకొని అర్జీదారు ల నుండి అర్జీలను ముందుగా స్వీకరించి అర్జీలపై ప్రాథమిక పరిశీలన చేస్తూ కిందిస్థాయి అధికారులతో పరిష్కార సరళి పై సంప్రదించి అర్జీదారులతో సహా జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ వేదిక వద్దకు వెళ్లి స్వీకరించిన అర్జీల పరిష్కార స్థితిగతులపై వివరణ ఇస్తార న్నారు. ప్రజా సంతృప్తి కొలమానంగా ప్రతి అధికారి నూటికి నూరు శాతం నాణ్యతతో అర్జీలకు పరి ష్కార మార్గాలు చూపాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.ఆ దిశగా ప్రతి జిల్లా స్థాయి అధికారి ముం దుగా అర్జీలను స్వీకరించి వాటి పరిష్కార స్థితిగతులపై విచారించి తదుపరి పరిష్కార సరళిని జిల్లా కలెక్టర్ జాయిం ట్ కలెక్టర్లకు వివరించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అందిన అర్జీలను పరిష్కా రాన్ని వేగవంతం చేస్తూ అర్జీదారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ రాజకుమారి, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి పి కృష్ణమూర్తి, ఏవో కాశి విశ్వే శ్వరరావు, జిల్లాస్థాయి అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## సేకరించిన భూముల సరిహద్దులలో ఫెన్సింగు ఏర్పాటు



**ఆకాంక్ష -అమలాపురం, జూలై 4:** కోటిపల్లి– నరసాపురం రైల్వే లైన్, ఎలైన్మెంట్ నరసాపురం బైపాస్ జాతీయ రహదారి ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు సేకరించిన భూముల సరిహద్దులలో ఫెన్సింగు లేదా స్తంభాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రైల్వే జాతీయ రహదారుల భవనాలు శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రైల్వే లైన్ మరియు నరసాపురం బైపాస్ రోడ్డు భూసేకరణ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇప్పటి వరకు రైతుల నుండి సేకరించి రైల్వే రహ దారులు భవనాల శాఖకు అప్పగించిన భూముల సరిహద్దులలో ఫెన్సింగ్ లేదా స్తంభాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులతో భూసేకరణ లో సాధించిన పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి నిశాంతి, ఆర్డీవో లు పి శ్రీకర్, కే మాధవి, డి అఖిల జాతీయ రహదా రులు %ు% భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ టి నిక్కి క్రేజీ భూసేకరణ సూప రింటెండెంట్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.